షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 9 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 9 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-



## చంద్రబాబు ఇలా...
# జగన్ అలా

- షర్మిల ట్రాప్‌లో విజయమ్మ
- చంద్రబాబు ఇంటా గెలిచి రచ్చ గెలిచారు
- చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు
- దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది
- షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్
- ఒకరిపై ఒకరు ఇష్టగోష్ఠీగా ఆరోపణలు

*వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు.*





**అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భావిస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరోపణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు. ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి - మిగతా3లో



## మహిళలపై అలా ప్రవర్తిస్తే
# కఠిన చర్యలు

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి
- తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారు

**అమరావతి**

సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ - మిగతా3లో

## మహిళాభివృద్ధితోనే
# సమాజాభివృద్ధి

- ఎంత మంది చదువుతుంటే అంతమందికీ 'తల్లికి వందనం'
- ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది
- మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాం
- దేశం కోసం అధిక సంతానం కనాలి
- మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్
- మార్కాపురంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు



**మార్కాపురం/అమరావతి:**

మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల బలాన్ని, శక్తిని సూచిస్తుందని తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, మాతృసమానులైన మహిళామణులకు శుభాకాంక్షలు చెప్పారు. మహిళా దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ కాదు... ఇది సమాజ బాధ్యత అని ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో - మిగతా3లో



## మహిళలకు
## ప్రతీ నెల రూ. 2,500!

- 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని నిర్ణయం
- ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం
- మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం
- దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



## కాంగ్రెస్ నకిలీ నేతలకు
## బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ నేతలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారు
- గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు.
- బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు.
- బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం.



## నేను ప్రపంచంలోనే
# అత్యంత ధనవంతుడిని

- నవ్‌సరి సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!
- నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి
- అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు
- మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉంది
- నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించింది

# మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. తాజాగా 2025–26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. అలాగే 'దీపం 2' స్కీమ్ కింద 90.1 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో సీఎం చంద్రబాబు శనివారం మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాం. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తప్తి హెూటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025%–%26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది.




ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు.

1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు. 'మహిళలకు మహిళల కోసం మహిళల చేత' కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు. ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు. 7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది. 1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవల్మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హెూమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గహెూపకరణ మరమ్మతులు వంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు. రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ%–%బైక్‌లు, 240 ఈ%–%ఆటోలు ఉన్నాయి. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.

# చంద్రబాబు ఇలా... జగన్ అలా

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు. అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది.

### షర్మిల ట్రాప్ లో విజయమ్మ

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్.

కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సిఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. షర్మిల తీరు తో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు. తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు. ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారని జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్. మరి వారి వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి

## నిరుపయోగంగా మారిన బీఆర్‌టిఎస్ కారిడార్

**విజయవాడ :** వందల కోట్ల వ్యయంతో ఆర్భాటంగా చేపట్టిన బెజవాడ బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయింది. దాదాపు రూ.150కోట్ల రుపాయల అప్పు, దాని మీద వడ్డీలు తప్ప ఇన్నేళ్లలో ప్రాజెక్టు సాధించిందేమి లేదు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల అనుచరులు ఫుడ్ కోర్టులు నడుపుకోడానికి మాత్రం పనికొస్తోంది. బెజవాడలో బీఆర్‌టీఎస్... పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా యూపీఏ ప్రభుత్వ హయంలో విజయవాడ, విశాఖ నగరాలకు 2008లో ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు. 17ఏళ్లు గడిచినా ఇది పట్టాలెక్కలేదు. ఆ పేరుతో వందల కోట్ల రుపాయలు ఖర్చు చేశారు. మరోవైపు బెజవాడలో బీఆర్‌టిఎస్ పేరుతో నిర్మించిన రోడ్డు మాత్రం ప్రజాప్రతినిధులు వ్యాపారాలు చేసుకోడానికి అడ్డాగా మారింది. ఫుడ్ కోర్టుల పేరుతో స్టాళ్లను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకోవడంలో స్థానిక నేతలు సక్సెస్ అయ్యారు. బెజవాడలో బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు 2008లో ఊపిరి పోసుకుంది. అప్పటికే హైదరాబాద్ నగరానికి మెట్రో మంజూరైంది. హైదరాబాద్‌తో పాటు ఏపీలో నగరాలను కూడా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. నగరంలో ప్రత్యేక కారిడార్‌లను ఏర్పాటు చేసి లో ఫ్లోర్ బస్సుల్ని ఆ కారిడార్లలో నడపాలని ప్రణాళిక రచించారు. సత్యనారాయణ పురం పాత రైల్వే ట్రాక్ మార్గంలో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. దానికి బీఆర్‌టిఎస్ రోడ్డుగా నామకరణం చేశారుఆ తర్వాత విజయవాడ గ్రీన్ కారిడార్‌లో బస్సులు నడపడానికి నాలుగైదు సార్లు ట్రయల్స్ కూడా నిర్వహించారు. బందరు రోడ్డు మీదుగా బీఆర్‌టీఎస్ రోడ్డులోకి బస్సుల్ని నడపాలని హంగామా చేశారు. 2010 జూన్ నాటికి 27కోట్ల రుపాయలతో రోడ్డు నిర్మాణంతో పాటు ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా నిర్మించారు. దానిని అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. అంతటితో బీఆర్‌టిఎస్ కథ ముగిసిపోయింది. ఆ బస్సులు రాలేదు, బీఆర్‌టిఎస్ పట్టాలు ఎక్కలేదు. 23 ఏళ్ల క్రితం నగరం మధ్యలో బందరు రైల్వే ట్రాక్‌ను తొలగించిన తర్వాత ఆ స్థలాన్ని కార్పొరేషన్‌కు స్వాధీనం చేశారు. అందులోనే బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం కారిడార్‌ను నిర్మించారు. మొత్తం స్థలాన్ని ఆరు లేన్లుగా విభజించి రెండు వైపులా వాహనాల రాకపోకలు సాగేలా, మధ్య 40అడుగుల రోడ్డులో బీఆర్‌టిఎస్ బస్సులు నడిపేలా రోడ్డును డిజైన్ చేశారు. అందులోనే బస్ షెల్టర్లను కూడా నిర్మించారు. ఇది జరిగి 15ఏళ్లైనా ఆ మార్గంలో బస్సుల రాకపోకలు మొదలు కాలేదుఅదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత బీఆర్‌టిఎస్ రోడ్డు నగరంలో కీలక మార్గంగా మారింది. విజయవాడలో కూడా ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు ప్రయాణించే కార్లు, ఇతర వాహనాలతో పాటు నగరంలో తిరిగే వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఈ క్రమంలో రైల్వే పరిధిలోకి మిగిలిన భూములు ఆక్రమణలకు గురయ్యాయి. సాధారణ వాహనాల రాకపోకల కోసం కేటాయించిన రోడ్లు ఇరుకుగా మారిపోయాయి. విస్తీర్ణం తగ్గడం, వాహనాల సంఖ్య పెరగడంతో బీఆర్‌టిఎస్ కారిడార్‌లో ఉన్న నాలుగు జంక్షన్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. సీతన్నపేట గేటు, సత్యనారాయణ పురం, ఫుడ్ జంక్షన్, మధురానగర్ కూడళ్లలో వాహనాలు బారులు తీరుతున్నాయి. అదే సమయంలో రోడ్డు 120 అడుగులకు పైగా వెడల్పు ఉన్నా అందులో వాహనాల వినియోగానికి సగం కూడా అందుబాటులో లేదు. మిగిలిన దానిని బీఆర్‌టిఎస్ కారిడార్‌గా ఉంచేశారు.

## మహిళలపై అలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొందారని పవన్ కల్యాణ్ చెప్పారు.

స్త్రీ సంక్షేమానికి కృషి..

'స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు ధన్యవాదాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## 'యువత పోరు'తో చంద్రబాబు వైఖరిని ఎండగడదాం: వైవీ సుబ్బారెడ్డి




**గుంటూరు :** రాష్ట్రంలో పేద విద్యార్థులు, నిరుద్యోగులు తరఫున కూటమి ప్రభుత్వంపై పోరుకి వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఈ నెల 12వ తేదీన "యువత పోరు" పేరుతో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇవాళ తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత పోరు పోస్టర్‌ను లాంఛ్ చేసిన రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. యువతపై చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. వారికి ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయటం లేదు. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తాం. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మూడు త్రైమాసికాల నుండి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు వేధిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తాం. ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టబోతున్నాం. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్‌ల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నాం. ఎక్కడికక్కడే మెమోరాండం సమర్పించబోతున్నాం. ఫీజు బకాయిలతో పాటు నిరుద్యోగ సమస్య, మెడికల్ కాలేజీలకు సంబంధించిన అంశాలపైనా యువత పోరు ఉండనుంది. ?నిరుద్యోగ భృతి విషయంలో కూటమి ప్రభుత్వం(%ఖఝఎఆ్రాతీఝఎష్ట్రబ్ఝఎ%) మాట తప్పింది. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు. ఉద్యోగాల్లేక యువత అల్లలాడిపోతోంది. కూటమి స్వార్థ ప్రయోజనాల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు. ఐదు కాలేజీలను ఆల్రెడీ ప్రారంభించారు. కానీ, చంద్రబాబు ప్రయివేటు పరం చేయాలని చూస్తున్నారు. ఈ ప్రయత్నాలను అడ్డుకుందాం. విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగడుతూ ర్యాలీలు నిర్వహిద్దాం. యువత పోరును పెద్ద ఎత్తున విజయవంతం చేద్దాం" అని వైఎస్సార్‌సీశ్రేణులను ఉద్దేశించి వైవీ సుబ్బారెడ్డి పిలుపు ఇచ్చారు.

## మహిళలు రాజకీయాల్లో రాణించాలి..
## కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు

పశ్చిమ గోదావరి: రాబోయే రోజుల్లో మహిళలు సమాజంలో, రాజకీయాల్లో అవగాహన పెంచుకుని రాణించాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళను ఆదిపరాశక్తిగా పూజించేది ఒక్క భారతదేశ సంస్కృతిలోనే అని.. భారతదేశంలో పుట్టిన ప్రతీ మహిళా అందుకు గర్వపడాలని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చట్టం ఆమోదించామని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇవాళ(శనివారం) భీమవరంలో 2కే వాక్ జరిగింది. ప్రకాశం చౌక్ నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ వేలాది మందితో వాక్ నిర్వహించారు. 2కే వాక్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ గోపిమూర్తి పాల్గొన్నారు. మహిళామణులు అందరికీ రఘురామ కృష్ణంరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడారు. ఆలయాలకు వెళ్తే దేవతలను పూజిస్తామని.. కానీ ఇంటికి వెళ్తే అందుకు భిన్నంగా కొందరు ప్రవర్తిస్తారని అన్నారు. ఇంట్లో కూడా మహిళలను దేవతల్లా చూసుకోవాలని చెప్పారు. ఈ ఒక్కరోజైనా ఇంట్లో సగం పని మహిళలతో షేర్ చేసుకోవాలని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## గాల్లో ఎమ్మెల్సీలు...

**గుంటూరు :** ఏపీలోచాలామంది ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పనిలో పనిగా తమ పదవులకు సైతం రిజైన్ చేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. తమ వ్యక్తిగత ఇబ్బందులతో రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. అలాగని ఎమ్మెల్సీలు శాసనమండలికి హాజరు కావడం లేదు. అసలు ఎందుకు ఆమోదించడం లేదు అన్నది తెలియడం లేదు. వారు నిజంగా రాజీనామాను కోరుకోవడం లేదా? లేకుంటే ఇంకో కారణం ఉందా? న్యాయపరంగా పోరాటం చేయడం లేదు ఎందుకు? ఒత్తిడి చేయడం లేదు ఎందుకు? అన్నది ఇప్పుడు ప్రశ్న. ఆగస్టులో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాచేశారు పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి. అయినా సరే చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాను ఆమోదించలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. చివరకు వ్యక్తిగతంగా చైర్మన్ ను కలిసి స్వచ్ఛందంగా రాజీనామా చేసామని.. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని పేర్కొన్నారు. అయినా సరే ఆమోదించలేదు. ఆరు నెలలు పూర్తయిన ఇంతవరకు దానికి అతీగతీ లేదు. అసలు మండలి చైర్మన్ కు రాజీనామాలను ఆమోదించే ఉద్దేశం ఉందా అనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే రాజీనామా చేసిన వారు సైతం ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. రాజీనామా ఆమోదించిన తరువాత కూటమి పార్టీల్లో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ఇద్దరు అటవీ శాఖ అధికారులు సస్పెండ్

### చిరుత మరణంలో అలసత్వం ప్రదర్శన

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 8)

అటవీ శాఖలో చిరుత పులి మరణంలో తమ విధుల అలసత్వానికి పాల్పడిన ఇద్దరు ఫారెస్ట్ రేంజ్ అధికారులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. కొలుకుల బీటు ఎఫ్ఆర్వో సక్రునాయక్, ఫారెస్ట్ బీట్ అఫీసర్, ఎన్ నాగేశ్వరరావులపై వేటు వేస్తూ డిఎఫ్ఓ సంధీప్ క్రుపాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 15న కొలుకుల బీటు పరిధిలో వేటగాళ్ళ ఉచ్చులో చిరుత పులి చిక్కుకుని మృతి చెందిన విషయం విధితమే. అయితే బీటు పరీశీలనలో బీటు పరిధిలో నిఘా పెట్టక పోవడంలో విఫలం చెందడం, (తరువాయి 4లో...)

# ఏడాదికి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం



మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు
వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు..
మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45% రాయితీలిస్తాం...
మహిళల గౌరవాన్ని మరింత పెంచుతాం
మహిళల రక్షణ కోసం శక్తి యాప్ తెచ్చాం
ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు
ఎన్ని కాన్పులైనా ప్రసూతి సెలవులు
అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఏపీ ముఖ్యమంత్రి
చంద్రబాబు నాయుడు
మార్కాపురంలో మహిళలతో సీఎం ముఖాముఖి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, పెట్టుబడుల్లో ఆడబిడ్డలకు 45 శాతం రాయితీలు కల్పిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తీసుకొచ్చామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. మహిళలు అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి భార్గవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళలు అడిగిన ప్రశ్నలు, సీఎం చంద్రబాబు చెప్పిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి.

**యాంకర్ ప్రశ్న : లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలన్న మీ విజన్ గురించి వివరించండి.**

**సీఎం సమాధానం :** ముందుగా నా ఆడ బిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 25 ఏళ్ల క్రితం నేను డ్వాక్రా, మెప్మా వ్యవస్థలను ప్రారంభించాను. ఈ రెండూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డాయి. ఈఏడాది డ్వాక్రా, మెప్మా సంఘాలు బ్యాంకుల నుంచి రూ. 35 వేల కోట్ల రుణాలు తీసుకున్నాయి. ఓఎన్‌డిసి ప్లాట్ ఫాం మీద 4 గిన్నీస్ అవార్డులు వచ్చాయి. 10 రోజుల్లో రూ. 5 కోట్ల టర్నోవర్ చేశారు. అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సరైన ఫ్లాట్ ఫామ్ చూసుకుని మీరు తయారుచేసే వస్తువులను అమ్మగలిగితే మంచి లాభాలు ఆర్జించవచ్చు. టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించవచ్చు. ఇక్కడ సెల్ ఫోన్లు లేని ఆడబిడ్డలు లేరు.

**యాంకర్ ప్రశ్న : మిమ్మల్ని జీవితంలో ప్రభావితం చేసిన మహిళలు ఎవరు?**

**సీఎం సమాధానం :** మహిళలు స్ఫూర్తి ప్రదాతలు. మొదట్లో నా భార్యకు వ్యాపారం చేయడం తెలీదు. పైగా ఆవిడ ఎన్టీఆర్ కుమార్తె కావడంతో తనకు ఆ అవసరం కూడా రాలేదు. నేను 1994లో కుటుంబం కోసం చిన్న బిజినెస్ మొదలుపెట్టాను. రాజకీయాల్లో బిజీ అవుతుండటంతో నా భార్యను వ్యాపారం చూసుకోమంటే తను మొదట్లో తిరస్కరించింది. తర్వాత ఒప్పుకుంది. సాధారణ మహిళ హెరిటేజ్ వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు లోకేష్‌ను చదివించింది. అక్కడితో ఆగలేదు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నేను ఆమె అంతలా అవుతుందని నేను ఊహించలేదు. నా అవసరాలకు డబ్బు ఇచ్చే స్థాయికి ఎదిగిన నా భార్య భువనేశ్వరిని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**యాంకర్ ప్రశ్న : మీ తల్లి విషయంలో మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన సంఘటన ఈ సందర్భంగా పంచుకోగలరా?**

**సీఎం సమాధానం :** మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లి కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. చంద్రగిరిలో చదువుకోసం నేను 6 కిలోమీటర్లు నడిచి వెళ్లేవాణ్ణి. తెల్లవారుజామునే లేచి వంట చేసేది. ఉదయం ఆరున్నరకల్లా ఆమె మాకు క్యారేజీ కట్టేసేది. బయట పొయ్యిమీద వంట చేయడంతో ఆ పొగకు తల్లి ఇబ్బంది పడటం, ఆమె కంట కన్నీళ్లు రావడం నాకు ఇంకా గుర్తే. . నా తల్లి పడిన కష్టం ఏ తల్లీ పడకూడదని దీపం పథకం తెచ్చాను. ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. దేశంలో ఎవరికీ ఈ ఆలోచన రాలేదు. దీపం 2 కింద మళ్లీ మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాను.



**సుమతి, బసవన్నపాలెం : ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ఆడపిల్లలు కూడా చదువుకోవాలని సైకిళ్లు ఇచ్చారు. మీ ఆశయం నెరవేరిందని అనుకుంటున్నారా?**

**సీఎం సమాధానం :** ఆడబిడ్డలంటే బలహీనులు అనే అభిప్రాయం మన సమాజంలో ఉంది. అంతెందుకు పొలంలో కూలి పనులకు వెళ్లినప్పుడు ఆడవారికంటే మగవాళ్లకే ఎక్కువ డబ్బులిస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు సైకిల్ తొక్కలేరని ఇచ్చేవారు కూడా కాదు. మహిళలు తమ శక్తి చూపించాలని, చదువు కొనసాగించాలని 8,9,10 చదివే ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. దాని వల్ల వారు చదువుకున్నాను. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది.

**మెహరున్నీసా, పొదిలి : డ్వాక్రా స్థాపన వెనక మీ లక్ష్యం ఏంటి? లక్షల గ్రూపులు అవుతాయని మీరు ఆనాడే ఎలా ఊహించారు ?**

**సీఎం సమాధానం :** డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితంలో వెలుగులు తీసుకొచ్చినందుకు, వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసినందుకు నాకు సంతోషంగా ఉంది. సమాజంలో 50 శాతం ఉండే పురుషులు మాత్రమే పనిచేస్తే అభివృద్ధి అసాధ్యం. అలాగే వారు సంపాదించి మీరు ఇంట్లో కూర్చుంటే చులకనగా చూస్తారు. సమాజం పైకి రావాలన్న, మహిళల గౌరవం పెరగాలన్నా ఒక వేదిక ఉండాలనిపించింది. అదే డ్వాక్రా . అప్పట్లో కొందరు మహిళలు తన భర్త కొడుతున్నాడు, అత్తమామలు వేధిస్తున్నారని నా దగ్గర బాధపడేవారు. వారిని ఎలా డీల్ చేయాలో నేను చిట్కాలు చెబుతూ ఉండేవాణ్ణి. నేడు డ్వాక్రా మహిళల ఆదాయంపైనే కుటుంబం ఆధారపడే పరిస్థితి వచ్చింది. మహిళలను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్తా. గత ఐదేళ్లూ ఏం జరిగింది. మిమ్మల్ని బలవంతంగా బస్సుల్లో సభలకు తరలించారు. మధ్యలో వెళ్లిపోకుండా చుట్టూ గుంటలు తవ్వారు. ఇంత స్వేచ్ఛగా మీరు గడిచిన ఐదేళ్లలో మాట్లాడారా చెప్పండి. మీ శక్తి మేరకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తానని హామీ ఇస్తున్నాను.

**మీనమ్మ, సంతనూతలపాడు : మహిళలకు వర్క్ ఫ్రమ్ హొామ్ అంటున్నారు. గ్రామీణ ప్రజలకు వర్క్ ఫ్రమ్ హొామ్ వల్ల ఆదాయం ఎలా వస్తుంది. అవకాశాలు ఎలా వస్తాయి?**

**సీఎం సమాధానం :** ప్రపంచంలో పనివేళల్లో మార్పులు వచ్చాయి. ఏ పని కావాలన్నా రోజుకింత, గంటకింత అన్నట్టుగా ఉంది. కరోనా తర్వాత ఇంటి నుంచి పనిచేయడం అలవాటయింది. గ్రామాల నుంచే పనిచేసే విధానానికి కంపెనీలు శ్రీకారం చుట్టారు. (తరువాయి 4లో...)

## మార్కాపురం జిల్లా చేస్తా

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు శనివారం మార్కాపురంలో పర్యటించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని వెల్లడించారు. మార్కాపురంను జిల్లా చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసినా, మార్కాపురంను ప్రకాశం జిల్లాలోనే ఉంచారు. శనివారం చంద్రబాబు కొత్త జిల్లా పై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇక పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు భర్తీ చేస్తామని, కష్టపడిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు నాయకుల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు వెల్లడించారు. అన్ని ఎన్నికల్లో మనం గెలిస్తే కార్యకర్తలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ గెలవడం ద్వారా రాష్ట్రంలో సుస్థిరపాలన వస్తుందని చెప్పారు. కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టూ పసుపు రంగేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. నాయకులు వెళ్లిపోవచ్చేమో కానీ కార్యకర్తలు ఒక్క అడుగు కూడా అటూ ఇటూ వేయరని అన్నారు. కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆలోచిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్పినా నిర్వహించడం లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో మీటింగులు జరిపినా కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తేనే ఆప్యాయత కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. మిమ్మల్ని కళ్లెదుట చూసుకుంటూ మాట్లాడుతుంటే అనుబంధం పెరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో (తరువాయి 4లో...)




## నారా భువనేశ్వరికి పట్టుచీర కొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

### రూ.25 వేలకు బేరం ఆడి కొనుగోలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 8)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం మార్కాపురం పట్టణంలోని సాయిబాలాజీ స్కూల్ పక్కన గల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలచే ఏర్పాటు చేసిన చీరల స్టాల్, వారు తయారు చేసిన వస్తువులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్శించారు. ఓ చీరల స్టాల్ ను కూడా సందర్శించిన చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరి కోసం (తరువాయి 4లో...)

## మారుతావా.... మార్చమంటావా


మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని
సున్నితంగా మందలించిన
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
ప్రభుత్వ కార్యక్రమాల్లో భేష్
పార్టీ కార్యక్రమాల్లో వీక్
ఆరోగ్యం బాగలేకనే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలేక పోయాను
ముఖ్యమంత్రికి వివరించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మార్చి 8)

మారతావా.మార్చమంటావా అంటూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని



4



# ఏడాదికి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం













ఇళ్లలో ఉండే ఆడవారు ఖాళీ సమయాల్లో పనిచేయడం ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం కల్పించడం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాం. గ్రామాల్లో కూడా వర్క్ స్టేషన్లు కూడా పెడతాం. అక్కడ కూడా పనిచేసుకోవచ్చు. నెలలో ఒక పది రోజులు దగ్గరలోని పట్టణాలకు వెళ్లి ఉపాధి శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేస్తాం. కంపెనీలు తీసుకొచ్చే బాధ్యత నాది. ఫిజికల్ గా వెళ్లి పనిచేయాలంటే ఖర్చవుతుంది. అదే మన ఊరిలో పనిచేస్తే ఖర్చు తగ్గుతుంది. వర్క్ ఫ్రమ్ హోం వల్ల తల్లిదండ్రులను చూసుకుంటూ వ్యవసాయం కూడా చేసుకోవచ్చు.

**యాంకర్ ప్రశ్న : ఎక్కువమంది పిల్లలను కనమని మీరు ఈమధ్య పిలుపునిస్తున్నారు. ఈ మెసేజ్ వెనుక కారణం ఏంటి?**

**సీఎం సమాధానం :** జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం. ఐటీలో పనిచేసే భార్యాభర్తలు...నో కిడ్స్ ...ఓన్లీ ఎంజాయ్ అంటున్నారు. చైనాలో జనాభా తగ్గిపోతోంది. జపాన్‌లోనూ అదే పరిస్థితి. యూరప్ లోనూ తగ్గుతున్నారు. అక్కడ వృద్ధులు ఎక్కువయ్యారు. వారి సంపాదన అనుభవించేందుకు కనీసం వారసులు కూడా లేరు. మన దేశంలో ప్రస్తుతానికి జనాభా బాగానే ఉన్నప్పటికీ 20 ఏళ్ల తర్వాత ఇంకా తగ్గుతుంది. నార్త్ లో జనాభా బాగుంది. మన సౌత్ లో ఒక్కరినే కని సరిపెడుతున్నారు. ఒక్కరినే కనమని ఒకప్పుడు నేను పిలుపునిచ్చాను. కానీ నేడు ఇద్దరు, ముగ్గురిని కనమంటున్నాను. దేశ, సమాజ మనుగడ కోసమే ఇలా చెప్తున్నాను. ఒకప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అర్హత లేదని చట్టం చేశాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులు అని చట్టం తేవాలి. అందుకే తల్లికి వందనం తెచ్చాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు ఇస్తాము. ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉండేవి. ఇకపై ఐదారుమందిని కన్నా కూడా ఆరునెలలు ప్రసూతి సెలవులు, ఇతర ప్రయోజనాలు ఇస్తాము. మహిళలు లేకపోతే సృష్టి లేదు. మిమ్మల్ని కోరేది ఒకటే. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా తయారవుతుంది. ప్రతి ఏడాది తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది. నేనేమీ ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూపించడం లేదు. జరిగేపనులే చెప్తున్నాను.

**పరిమళ సుహాసిని, నాగులుప్పలపాడు : ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను ఎలా తయారు చేస్తారు.**

**సీఎం సమాధానం :** సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే. ఏ వ్యక్తీ పుట్టుకతోనే గొప్పవాడు కాలేడు. నేను చదువుకునే రోజుల్లో ఎమ్మెల్యేని కావాలనుకున్నాను. కష్టపడ్డాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. ఎన్టీఆర్ గారిని కలవడం నా జీవితంలో మలుపు. ఆయన కుమార్తెతో పెళ్లి జరిగింది. రతన్ టాటా అంచెలంచెలుగా ఎదిగి తన కంపెనీని ఏస్థాయికి తీసుకెళ్లారో మనం చూశాం. రెడ్డీస్ ల్యాబ్ అంజిరెడ్డి, అపోలో ప్రతాప్ రెడ్డి ఇలా ఎందరో స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ తెస్తున్నాం. ఏఐని ప్రోత్సహిస్తున్నాం. పెట్టుబడుల్లో మహిళలకు 45 శాతం రాయితీలిస్తాం. ఇంట్లో కూర్చునే డిగ్రీలు చేసే అవకాశం కల్పిస్తాం. పెళ్లి తర్వాత కూడా నాలుగైదు డిగ్రీలు చేసిన ఆడపిల్లలను చూశాను. వాట్సాప్ గవర్నెర్స్ తెచ్చాను. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందే వెసులుబాటు కల్పించాము.

**పూర్ణిమ, ఒంగోలు : టెక్నాలజీ గురించి మీరు చెబుతూ ఉంటారు. మహిళలు డబ్బు సంపాదించడంలో టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది?**

**సీఎం సమాధానం :** ఒకప్పుడు నేను సెల్ ఫోన్ అంటే అందరూ నన్ను ఎగతాళి చేశారు. నేడు సెల్ ఫోన్ లేనివారు ఎక్కడా కనిపించరు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువయ్యింది. అయితే ఫోన్ ను సద్వినియోగం చేసుకోవాలి. యూట్యూబ్ లు చూస్తే చెడు అలవాట్లు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీలో టెక్నాలజీ భాగమైంది. ఒకప్పుడు వ్యవసాయంలో తెగుళ్లు వస్తే పురుగులమందు కొట్టేవాళ్లం. కానీ నేడు డ్రోన్ ద్వారా ఎక్కడ తెగులు ఉంటే అక్కడే మందు కొడుతున్నాం. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వరి, గోధుమలు పండించేవారు. ఎరువులు ఎక్కువ వేసి పండించడంతో అక్కడి ప్రజలు కేన్సర్ బారిన పడ్డారు. పంజాబ్ నుంచి కేన్సర్ రోగులతో ప్రతి రోజు ఒక రైలు ఢిల్లీకి వస్తుందంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం తినే తిండిపై శ్రద్ధ పెట్టాలి.

**యాంకర్ భార్గవి : మీ సతీమణి భువనేశ్వరి గారు హెరిటేజ్ , ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవహారాలు చూస్తున్నారు. ఆవిడకు మీరు ఎన్ని మార్కులు వేస్తారు.**

**సీఎం సమాధానం :** భువనేశ్వరిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. హెరిటేజ్ ద్వారా ఎందరికో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆవిడ దగ్గర సేవలు పొందే వారే మార్కులు వేస్తారు.

సుజాత, పెదారకట్ల : నేను 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. మా పశ్చిమ ప్రకాశంలో తాగు, సాగు నీటి కోసం ఎంతో కష్టపడుతున్నం. పశువులకు కూడా నీరు అందించలేకపోతున్నాం. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది.

**సీఎం సమాధానం :** వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని గత ముఖ్యమంత్రి చెప్పాడు కదమ్మా. 1996లో వెలిగొండ ప్రాజెక్టు కు ఫౌండేషన్ నేనే వేశా. వాళ్లలా డ్రామాల నీళ్లు కాదు... ప్రాజెక్టు పూర్తిచేసి అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి నీరు అందిస్తాను. నీరు ఒక భద్రత. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాను. గోదావరి నీరు వెలిగొండ ద్వారా మీకు ఇస్తాను. కృష్ణా నీరు కూడా అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను. ప్రాజెక్టు కోసం భూములు పోగొట్టుకున్న వారినీ ఆదుకుంటాను. ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం కరెక్ట్ కాదు. అలగే... ఏది వాస్తవం, ఏది అవాస్తవమో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి.

**యశస్వి, ఎమ్ బీఏ స్టూడెంట్ : గతంలో టీవీల్లో బూతులు వినబడేవి. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బూతులు, తిట్లు తగ్గాయి. మహిళల రక్షణకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు సార్ ?**

**సీఎం సమాధానం :** ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక బూతులు కంట్రోల్ చేశాము. టీవీల్లో, అసెంబ్లీల్లో, సోషల్ మీడియాలో బూతులు లేవు. ఎవరైనా బూతులు మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పవు. సమాజంలో సభ్యత ఉండాలి. మన పిల్లలకు సంస్కారం నేర్పించాలి. బూతులు తిట్టుకుంటే భావితరాలు నాశనమవుతాయి. గత ఐదేళ్లలో గంజాయి రాష్ట్రంలో ఒక పంట అయిపోయింది. ఎక్కడికక్కడ గంజాయి తయారుచేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. గంజాయి , డ్రగ్స్ కి ఎందరో బానిసలయ్యారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయిని అరికట్టగలుగుతున్నాం. డ్రోన్ ల ద్వారా గంజాయి పంట పండించే ప్రాంతాలను గుర్తించి కట్టడి చేస్తున్నాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరిరోజు. ఆడబిడ్డల రక్షణ కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి యాప్ తీసుకొచ్చాం. మీరు ఒక్క మెసేజ్ ఇస్తే 7 నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తారు.

**సరళి, ఎంబీబీఎస్ స్టూడెంట్ : ముఖ్యమంత్రిగా మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. కానీ మీ ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. మీ ఆరోగ్య రహస్యం ఏంటి సార్ ?**

**సీఎం సమాధానం :** నేను నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకూ పనిచేస్తాను. యువత కంటే ఎక్కువ దూరదృష్టితో ఆలోచిస్తాను. నేను చేసే పనులతో తెలుగుజాతి బాగుపడాలి అని తపిస్తాను. మంచి పేరు తెచ్చుకోవాలన్నది నా స్వార్థం. మన ఆలోచనలు సరిగా ఉంటే ఆరోగ్యం కూడా సరిగా ఉంటుంది. తప్పుడు ఆలోచనలు ఉంటే తప్పుడు పనులు చేస్తారు. దీని వల్ల టెన్షన్ వస్తుంది. నేను పడుకున్న రెండు నిమిషాల్లో నిద్రపోతాను. అలారం మోగేదాకా నిద్రలేవను. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 53 రోజులూ 70 దేశాల్లో తెలుగువారు శాంతియుతంగా నిరసన తెలిపారు. వారు చూపిన అభిమానాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఇక ఆరోగ్యం విషయానికి వస్తే నాలుకను కంట్రోల్ చేసుకోకపోతే రోజూ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మందులకు అలవాటైతే బాడీలో తేడాలు వస్తాయి. శరీరానికి కావాల్సింత మాత్రమే తినాలి. స్వీట్స్ తింటే బాగుంటుంది. కానీ షుగర్ వస్తుంది. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. సమయానికి భోజనం చేయడం కూడా మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నిద్ర,





తిండి, ఆలోచన, పని ఇవి ముఖ్యం. రోజూ నడక అలవాటు చేసుకోవాలి. నేను ఒక రింగ్ పెట్టుకుంటాను. నా బాడీ ఎలా ఉంది, ఎలా నిద్ర పట్టింది, ఎనర్జీ ఉందా లేదా అన్నీ చెబుతుంది. నేను మంచినీళ్లు తాగుతుంటే కొందరు ఎగతాళి చేస్తారు. నా ఆరోగ్యం బాగోక ఇంట్లో రెండు రోజులు పడుకుంటే ఈ రాష్ట్రానికే నష్టం. నాకు ఆరోగ్యం సరిగాలేక సెలవులు తీసుకోవడం ఇంతవరకూ ఎవరూ చూసుండరు. మన తలసరి ఆదాయం రూ. 2 లక్షల 68 వేలు. దీన్ని 58 లక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రతి ఏడాది ప్రజల ఆదాయం 15 శాతం పెరిగితే అది సాధ్యమే. సంపద, ఆరోగ్యం, ఆనందం మన సిద్ధాంతాలు. నిజం చెప్పాలంటే మీతో మాట్లాడాక నా ఎనర్జీ డబుల్ పెరిగింది.

**రిషిత, బీఎస్సీ : మార్కాపురంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయండి. డిగ్రీ అయ్యాక పెద్ద చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే పెడితే మా తల్లిదండ్రులకు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే మార్కాపురాన్ని జిల్లా చేయండి.**

**సీఎం సమాధానం :** తల్లీ...నీకు ఓటు హక్కు లేకపోయినా డిమాండ్ చేస్తున్నావు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మార్కాపురాన్ని జిల్లా చేస్తాను. పీజీ సెంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాను.

**శైలజ, మెప్మా సభ్యురాలు : మాకు రూ. 8 వేలు జీతం వస్తుంది. 25 గ్రూపులకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాం. మాకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకోవాలి.**

**సీఎం సమాధానం :** గత పాలకులు వెళ్తూ వెళ్తూ రూ. 10 లక్షల కోట్లు అప్పు అప్పగించి పోయారు. ఆ అప్పు, వడ్డీ రెండూకట్టాలి. వడ్డీ కట్టాలి. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. మీ అందరికీ న్యాయం చేస్తాను.

**హెల్త్ ప్రొవైడర్ : గత ప్రభుత్వంలో మాకు జీతాలు సరిగా వేయలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మేము ఎంపికయ్యాము. మమ్మల్ని ఆదుకోండి సార్.**

**సీఎం సమాధానం :** నేను అందరి సమస్యలు పరిష్కరిస్తాను. కొంచెం టైమ్ పడుతుంది. యువత ఆలోచన చేయాలి. రాష్ట్రంపై అప్పుల భారం ఉంది. సంపద పెంచాలి. అవతలివాళ్లలా నేను అబద్ధాలు చెబుతూ బుకాయించడం లేదు. తప్పుకుండా అందరికీ న్యాయం చేస్తాను.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్టాతులైన, సేవలు అందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సన్మానించారు.

(తరువాయి 5లో...)

## ఇద్దరు అటవీ శాఖ అధికారులు సస్పెండ్

చిరుత విషయం తెలిసిన వెంటనే చిరుత ప్రాణాలతో ఉన్నప్పటికి ఆ చిరుత పులి విషయం ఉన్నత అధికారులకు తెలియజేసి రక్షించాల్సిన అధికారులు ఆలసత్వం ప్రదర్శించి చిరుత మరణానికి కారణంగా కూడ ఉన్నత అధికారులు భావించడంతో వీరిద్దరినీ ఉన్నత అధికారులు సస్పెండ్ చేసారు. ఈ చిరుత పులి కేసులో ఇప్పటికే కొలుకుల గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు అరెస్టు అయిన సంగతి తెలిసిందే.

## మారుతావా.... మార్చమంటావా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సున్నితంగా మందలించారు. శనివారం ఆయన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు మార్కాపురం వచ్చారు. సభా కార్యక్రమాల అనంతరం నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేల జాతకాలు బయట పెట్టారు. అదే క్రమంలో కందుల నారాయణరెడ్డి విషయంలో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు వరకు భేషుగ్గా నిర్వహిస్తున్నావని, పార్టీ కార్యక్రమాలు చేయడంలో, సభ్యత్వం చేయించడంలోనూ 175 స్థానాల్లో మార్కాపురం నియోజకవర్గం 104వ స్థానానికి పడిపోయిందన్నారు. పని తీరు మార్చుకోవాలని సూచించారు. వెంటనే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగి కొంత ఇబ్బంది జరిగిన మాట వాస్తవమేనన్నారు. అందుకు స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓకే ఆల్ రైట్ ఇక నుంచి జాగ్రత్త పడాలని సున్నితంగా హెచ్చరించారు. ఓ ఆసక్తికర విషయం బయటపెట్టారు. గతంలో తాను తీసుకున్న ఓ నిర్ణయాన్ని మార్చుకోవాల్సి వచ్చిందని ప్రకాశం జిల్లా మార్కాపురం పర్యటనలో వెల్లడించారు. అంతే కాదు అలా తాను యూటర్న్ తీసుకోవాల్సి రావడం వెనుక కారణాన్ని కూడా చంద్రబాబు బయటపెట్టారు. ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఓపెన్‌గా మాట్లాడుతున్న చంద్రబాబు చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.

## మార్కాపురం జిల్లా చేస్తా

కొందరు టీడీపీ నేతలు వైసీపీ వాళ్లతో లాలూచీ పడినట్టు తనకు తెలిసిందని, ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. తాను ఈ మాట చెబితే... వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారని... ఏం మా వాళ్లు మీతో లాలూచీ పడాలా? అని ప్రశ్నించారు. ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా మేము ? అంటూ నిలదీశారు.

## నారా భువనేశ్వరికి పట్టుచీర కొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ఓ పట్టుచీర కొనుగోలు చేశారు. ఎంతకు అమ్ముతున్నావమ్మా ఈ చీర అంటూ స్టాల్‌లో ఉన్న మహిళను చంద్రబాబు అడిగారు. అందుకు ఆ మహిళ బదులిస్తూ రూ.26,400 అని చెప్పింది. చివరికి చంద్రబాబు ఆ చీరను రూ.25 వేలకు బేరం ఆడి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్టాల్లో మంగళగిరి పట్టుచీరలు కూడా ఉండడాన్ని ఆసక్తిగా పరిశీలించారు. షర్టు, పంచె, కండువా సెట్‌ను కూడా పరిశీలించారు. వ్యాపారం ఎలా సాగుతోందమ్మా... అని ఆరా తీశారు. పర్యావరణ హిత విధానంలో గుడ్డ సంచులు వాడుతుండడం పట్ల ఆ స్టాల్ వారిని చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబనాయుడు మార్కాపురం పర్యటన దృశ్యమాలిక









































# మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో ఎంవోయులు

## సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ బ్రోచర్ విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
















(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో ఎంవోయులు కుదుర్చుకోవడంతో పాటు పలు పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది. వాటి వివరాల్లోకి వెళితే సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025-26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు. 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు. 'మహిళలకు



మహిళల కోసం మహిళల చేత" కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు. ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు. 7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది. 1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తల విక్రయాలకు ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు వ్యాపార శిక్షణ అందించడంపై క్యాటలిస్టు మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవల్మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. చిన్న తరహా హోటల్ వ్యాపారంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించడానికి గాటోస్ కేఫ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనకు ఉపయోగం కలగనుంది. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హోమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గృహోపకరణ మరమ్మతులు వంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు. రాపిడ్‌తో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ-బైక్‌లు, 240 ఈ-ఆటోలు ఉన్నాయి. నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. తద్వారా ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుంది. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. పిఎం - విశ్వకర్మ పథకం ద్వారా 1000 మంది మహిళలకు ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల, మార్కాపురం జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 8)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మార్కాపురం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మార్కాపురం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్‌లు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పూల బొకేలు అందజేసి స్వాగతం పలికారు.

## జెడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 8)

జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల మహిళా అధికారుల ఆధ్వర్యంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను ఘనంగా సన్మానించారు. జడ్పీ సీఈవో విద్యారమ, డ్వామా పిడి గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బ్యాగులు పంపిణీ




(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 8)

దాత మాదాసు రమేష్ (జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు) ఆర్థిక సహాయంతో రూ.30 వేల విలువగల బ్యాగులను యుటీఎఫ్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సంజీవి, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల టీడీపీ నాయుకులు వేమూరి రామయ్య, బీజేపీ నాయకులు బాలరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బ్యాగులు పంపిణి చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల వాతావరణం చూస్తుంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు వస్తున్నాయని ప్రసంగించారు.

## లయోలా పబ్లిక్‌స్కూల్‌లో అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పిఏ విజయ రత్నకుమారి, (ఇన్చార్జి ఎస్టీఓ) గోళ్ళ వరలక్ష్మి, (వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, మల్టిపుల్) డాక్టర్ అన్నా స్ఫూర్తి, (ఎం.డి హోమియో) కుమారి దీప్తి (మిస్ తెలంగాణ), పి అరుణ (మాజీ ఎంపిపి), వీరారెడ్డి (రిటైర్డ్ ప్రొఫెసర్), యం చంద్రశేఖరరెడ్డి (జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్), ప్రభాకర్‌రెడ్డి (ఇంగ్లీష్ టీచర్ జెడ్ పి. హెచ్. ఎస్), పి చెంచిరెడ్డి (లయోలా కరస్పాండెంట్) మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవమనేది హక్కుల సాధికారత సమానత్వం కోసం మహిళలు చేసే పోరాటానికి సంకేతముగా జరుపుకునే రోజు అని మహిళలను గురించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు.






## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 8)

పొదిలి ఎస్‌వి గార్డెన్స్‌లో శనివారం వినియోగదారుల రక్షణ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ సమితి ఉపాధ్యక్షులు అపర్ణ, ఉప కార్యదర్శి షకీలా, కేజీబీవీ ప్రిన్సిపాల్ అనురాధ, ఆసీఫాలను సాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పొదిలి వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు ధర్నాసి రామారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు జరగకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు షా, కరిముల్లా బేగ్ పలువురు పాల్గొన్నారు.

## ఎన్ని కాన్పులకైనా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు

### గతంలో రెండు కాన్పుల వరకు ప్రసూతి సెలవులు

### మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

ఎన్ని కాన్పులకైనా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళా ఉద్యోగులకు ప్రకటించారు. శనివారం మార్కాపురంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనాభా సమతుల్యత గురించి కొంత కాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే...యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని సిఎం తెలిపారు. ఎక్కువ మంది పిల్లలను కనండి అని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చానన్నారు. పిల్లల్ని కనకపోవడం వల్ల, మితిమీరిన జనాభా నియంత్రణ వల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురవుతున్న సమస్యలను పదే పదే గుర్తు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను తొలగించామని తెలిపారు. ఈ మేరకు చట్టంలో మార్పులు చేశామన్నారు. పిల్లల్ని కని పెంచే విధానాలను ప్రోత్సహించాలని శనివారం మరో కీలక నిర్ణయం ప్రకటించారు. సాధారణంగా ప్రతి మహిళా ప్రభుత్వ ఉద్యోగినికి రెండు కాన్పులకు ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుంది. ఆరు నెలల చొప్పున జీతంతో కూడిన ఈ సెలవులు వారికి ఉంటాయి. అయితే ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని చెపుతున్న తాను దానిని ప్రోత్సహించేందుకు ఇక పై ఎంత మంది పిల్లల్ని కన్నా అన్ని కాన్పులకూ ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ఇది అమల్లోకి వస్తే ఎన్ని కాన్పులు జరిగినా అన్నింటికీ ఆ ఉద్యోగినికి ప్రసూతి సెలవులు లభిస్తాయన్నారు. ఉమెన్స్ డే రోజున మహిళా ఉద్యోగినుల కోరిక మేరకు ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్లు ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐ జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి









**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 8)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా శనివారం మార్కాపురం విచ్చేయుచున్న సందర్భంగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లును గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పరిశీలించారు. మార్కాపురం, తర్లుపాడు రోడ్డులోని హెలిప్యాడ్ ప్రదేశం, స్టాల్స్ పాయింట్స్, సభా వేదిక, మహిళలు లోపలకి వచ్చే ప్రవేశ మార్గాన్ని, వీవీఐపీ, వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలమును, సీఎం కాన్వాయ్ రూట్ , చుట్టూ ఉన్న ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పల సూచనలు చేశారు. మీటింగు స్థలంలో ఉండే మహిళ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ బందోబస్తు, రూటు బందోబస్తులో ఉండే అధికారులు ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వి.ఐ.పి కాన్వాయ్ వచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని గుంటూరు రేంజ్ ఐ.జీ అధికారులను ఆదేశించారు.

## సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం








**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 8)**

మండల కేంద్రమైన ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా, శనివారం సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచితముగా గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు, సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని గైనకాలజిస్ట్ డాక్టర్ సుస్మిత మరియు కాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆళ్ల దీప్తి పాల్గొని 40 సంవత్సరాలకు పైబడిన మహిళలకు గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ 40 సంవత్సరాలు నిండిన మహిళలో వచ్చే అసహజమైన శారీరక మార్పులను ముందుగానే గుర్తించి గైనకాలజిస్ట్ డాక్టర్‌ని సంప్రదించినచో గర్భసంచి క్యాన్సర్‌ను చాలా వరకు నివారించే అవకాశం వుందని దానికి ఈ పాప్ స్మియర్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మా సరాయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎప్పుడూ ముందంజలో వుంటుందని దానిలో భాగంగానే ప్రతి బుధవారం ఉచితంగా ఓపి, ప్రతి ఆదివారం ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న మహిళలకు, ఉలవపాడు మండల పరిసర ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# టిడ్కో ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలి

### - లబ్ధిదారులను రాజకీయాలకు బలి చేయొద్దు - తొలి దశలోనే ఇళ్ల నిర్మాణం పూర్తి కావించాలి

### ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం నగర కమిటీ













**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 8)**

ఏడేళ్లక్రితం ప్రారంభించిన టిడ్కో ఇళ్ల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలని,పేదల సొంతయింటి కలను నెరవేర్చాలని సిపిఎం డిమాండ్ చేసింది.గత ఏడేళ్లుగా లబ్ధిదారులు అధికారప్రతిపక్ష, రాజకీయ ఉచ్చుకు బలయ్యారని ఆ పార్టీ తీవ్రంగా విమర్శించింది. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా శనివారంనాడు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగర పరిధిలోని చింతల, కొప్పోలులో టిడ్కోఇళ్ల సముదాయాలను బృందం పరిశీలించింది. 2018 ఫిబ్రవరి 21న చింతలలో రూ 93.58 కోట్ల తో 'షాపూర్జీ పల్లోంజీ 'నిర్మాణ సారధ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం శంకుస్థాపన గావించిన తొలిదశ జి ప్లస్ త్రీ(1536) గృహ సముదాయాలను, కొప్పోలులో రూ 450 కోట్ల తో ఐజెయం నిర్మాణ సారధ్యంలో శంకుస్థాపన గావించిన మరో జి ప్లస్ త్రీ(2736) గృహ సముదాయాలు (మొత్తం 4128 గృహాలు)ఆ పార్టీ బృందం పరిశీలించింది. అనంతరం ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో అటు వైసీపీ ప్రభుత్వం, ఇటు టీడీపీ ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు. 2018లో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో ప్రారంభం చేపట్టిన టిడ్కో ఇళ్ల ప్రక్రియను, తరువాత అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం రాజకీయరంగుతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. 9 నెలల క్రితం తిరిగి అధికారం చేపట్టిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్మాణం పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టక రాజకీయ విమర్శలకు పూనుకోవడం సిగ్గుచేటని ఆరోపించారు. గత ఐదేళ్లుగా నోరు విప్పకుండా, ఈ బడ్జెట్ లో టిడ్కో గృహాల నిర్మాణ ప్రస్తావన లేకుండా విమర్శలకు పాల్పడడం లబ్ధిదారులను మభ్య పెట్టడమేనని విమర్శించారు. గత ఏడేళ్లుగా అధికార ప్రతిపక్ష పార్టీలు రాజకీయ విమర్శలతో ప్రజలను పక్కదారి పట్టించాయి తప్ప ఇళ్ల నిర్మాణం పూర్తిగా వించేందుకు చిత్తశుద్ధి చూపకపోవడం విచారకరమన్నారు. ఈ కారణంగా రెండు చోట్ల ఉన్న గృహ సముదాయాలు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వమే లబ్ధిదారుల చేత బ్యాంకు రుణాలు మంజూరు చేయించి, గృహాలు పొందకుండానే వడ్డీలు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడడం అత్యంత విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం నిర్మాణాలు పూర్తిగావించి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి రమేష్ మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చింతల,కొప్పోలు రెండు ప్రాంతాల్లోనూ గృహ సముదాయాలు నివాసయోగ్యంగా లేవని, వరద నీరు, చిల్లకంపతో నిండిపోయి ఉన్నాయని, తక్షణం ఆ ప్రాంతాల్లో గుంటలు పూడ్చటం, చదును చేయటం వంటి పనులతో పాటు రోడ్లు, విద్యుత్తు, తాగునీటి వసతి వంటి వనరులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిదశ బడ్జెట్లోనే ప్రాధాన్యత కల్పించి సకాలంలో నిర్మాణాలు పూర్తిగా వించాలని ఆయన కోరారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కంకణాల రమాదేవి మాట్లాడుతూ చింతల, కొప్పోలు లో ఉన్న గ్రుహ సముదాయాలవద్ద ఎటువంటి భద్రత లేదన్నారు. పనులు నిర్వహించుకునే వారి సామాగ్రి మెటీరియల్ దొంగల పాలవుతున్నట్లు వివరించారు. అక్కడ పటిష్టమైన రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ బ్యాంకు నుంచి రుణాలు పొందిన లబ్ధిదారులు గృహప్రవేశాలు గావించకుండానే వడ్డీలు కట్టవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు , దీంతోపాటు వేలాదిమంది నగరంలో ఇంటి బాడుగులు చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు . కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి కల్పన, బి రఘురాం, నగర కమిటీ సభ్యులు తంగిరాల మహేష్,సయ్యద్ హుస్సేన్, బి.వి రావు, దారా వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు దామా శ్రీనివాసరావు ఆ పార్టీ నాయకులు సిహెచ్ వినోద్,తోట తిరుపతిరావు, కొండూరి విశ్వసేన్, హనుమంతరావు, రాఘవరావు, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ మహిళలకు చీరలు పంపిణీ

### వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 8)**

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వికలాంగుల హక్కుల వేదిక మహిళ అధ్యక్షురాలు శ్రీరామ లక్ష్మి అధ్యక్షత వహించగా వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, డాక్టర్ రమేష్ డాక్టర్ హైమా , జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆర్ట్స్ ఉపాధ్యాయురాలు సూరసాని మనీషా, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రెటరీ సంగరాజు సాయి మనోజ్, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోనా దానయ్య, వికలాంగుల హక్కుల వేదిక నాయకులు వేముల మైనర్ బాబు, పాలడుగు నాగేశ్వరరావు , పాల్గొన్నారు, మహిళా దినోత్సవ సందర్భ వికలాంగుల మహిళలకు చీరలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన కోరారు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు, మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డాక్టర్ హైమ అన్నారు, విద్యా వ్యాపార రంగాలలో మహిళలు రాణించాలని ఆమె కోరారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో మరింత రాణించాలని డాక్టర్ రమేష్ కోరారు, ఈ కార్యక్రమంలో వికలాంగుల మహిళ నాయకులు గంటా సుజాత, దేవమ్మ శారద, బాలమ్మ పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు, ముందుగా డాక్టర్ హైమ, ఉపాధ్యాయురాలు సూరసాని మనీషా శ్రీరామలక్ష్మి కేకును కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 8)**

అంతర్జాతీయ 115వ మహిళా దినోత్సవ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మహిళ అధ్యక్షురాలు పల్లె సరళ కుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా సెక్రెటరీ సింగా ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు తీసుకొచ్చి పరిపాలనలో ఉన్నత స్థానాలు ఇస్తూ గౌరవిస్తున్నారు అని అంటే ఒకప్పుడు ఈ మహిళలు ఎన్నో త్యాగాలు చేసి వాళ్ళ హక్కుల కోసం ఎంతోమంది బలి అయితే గాని ఈరోజు స్వేచ్ఛగా పురుషులతో సమానమైన పదవులు అనుభవిస్తున్నాము పనికి సమాన.వేతనం పొందుతున్నాం ఒక్కటేమిటి ఎన్నో హక్కులు పొందుతున్నామంటే ఆరోజు వాళ్ళు చేసిన త్యాగాలు అని మనమందరం గుర్తుపెట్టుకోవాలి కానీ ఇంకా మహిళలపై అత్యాచారాలు హత్యలు.అవమానాలు జరుగుతున్నాయి వాటిపై నిరంతరం పోరాటం చేయాలని మహిళలకు రక్షణ ఇవ్వలేని ప్రభుత్వాలపై నిరంతరం గళం ఎత్తాలని పిలుపునిచ్చారు.

## పర్వీన్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 8)**

నెల్లూరు 42వ డివిజన్ మెక్లిన్స్ రోడ్డులో వైసీపీ నాయకులు హంజా హుస్సేని సోదరి పర్వీన్ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పర్వీన్ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. పర్వీన్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన స్థానిక వైసీపీ నాయకులతో ఆయన పేరు పేరున పలుకరించారు.

# మీ లక్ష్యాలకు మేము తోడుంటాం

### జనసేన నాయకులు కిషోర్ గునుకుల







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 8)**

వీర మహిళలూ మీరు ఒంటరిగా లేరు..మీ బలానికి, మీ లక్ష్యాలకు మేమంతా తోడుగా ఉంటామని, మనం కలిసికట్టుగా నడిస్తే - జనసేన పార్టీ ఒక బలమైన శక్తిగా మారుతుందని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. పెద్దలు సూచనలతో జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించడం చూశామని, పెద్దలు అనుమతి ఇస్తే మహిళలు ఏదైనా సమస్యలు చెప్పుకునేలా నెల లో ఒక రోజు మేమిక్కడ మహిళా జనవాణికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని జనసేన నాయకులుగునుకుల విజయలక్ష్మి అన్నారు. జనసేన జిల్లా కార్యాలయంలో గోమతి నగర్‌లో వీర మహిళల అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ బాధ్యతలు నిర్వర్తించే స్థాయి నుంచి దేశ పరిపాలనా బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదిగిన మహిళలను చూస్తే గర్వంగా ఉందన్నారు. ఇందుకు ఉత్తమ ఉదాహరణ మన దేశ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు. మారుమూల పంచాయతీ స్థాయి నుంచి భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన ఆమె ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే అపారమైన శక్తితో పాటు, ఈ ప్రపంచానికి ప్రేమను , శాంతిని అందించగల గొప్ప సామర్థ్యం మహిళల్లోనే ఉందన్నారు. మన నెల్లూరు వీర మహిళలథ చరిత్ర....పుస్తకాల్లో మిగిలిపోయేది కాదన్నారు. భావితరాలకు స్ఫూర్తినిచ్చేది సమాజానికి వెలుగునిచ్చేదన్నారు. సారాకి బానిసలైన తన కుమారులను చూసి , తన కుటుంబం లాగ మరే కుటుంబం నాశనం కాకూడదని దూబగుంట అనే చిన్న గ్రామంలో మొదలుపెట్టిన సారా వ్యతిరేక ఉద్యమాన్ని , జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేసి , రాష్ట్రాన్ని కదిలించి , అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారి చేత మద్యపాన నిషేధం చేయించిన వీరమాత దూబగుంట రోశమ్మది మన నెల్లూరే . మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, ఖద్దరును ప్రోత్సహించి, పల్లిపాడులో పినాకిని సత్యాగ్రహాశ్రమాన్ని స్థాపించి, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, శ్రీ కస్తూరిదేవి విద్యాలయాన్ని ఒక అద్దె ఇంట్లో ప్రారంభించి, అక్షరజ్యోతిని పంచిన మహోన్నత వ్యక్తి , సంఘ సేవిక పొణకా కనకమ్మది మన నెల్లూరేనన్నారు. పంచాయతీ పరిపాలన విధులు మన తెలివికి మించినవి కావు , గృహ నిర్వహణ ఎలాగైతే చేస్తామో , గ్రామ నిర్వహణ కూడా అలాగే చేద్దాం అని భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా పంచాయతీ అధ్యక్షురాలుగా ఎన్నికైన వీరమహిళ వవ్వేటి విమలాదేవిది మన నెల్లూరే. అటువంటి గొప్ప మహిళల పోరాట స్ఫూర్తి తో నేడు ఎందరో నెల్లూరు వనితలు వీరోచితంగా పోరాడుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి రాకముందు నుండి కూడా మహిళల సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ వచ్చారు. 1999లో పవన్ కళ్యాణ్ చంచల్ గూడలోని మహిళా జైలును సందర్శించి మహిళా ఖైదీల సమస్యలు తెలుసుకున్నాడు. అలాగే జనసేన పార్టీని స్థాపించి కొనసాగిస్తున్న రాజకీయ యజ్ఞంలో మా వీర మహిళలు అందిస్తున్న సేవలు, వారి అండదండలు వెలకట్టలేనివని , చిరస్మరణీయమైనవి , స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ శాంతి సౌభాగ్యాలు పరిఢవిల్లుతాయని, మహిళాభ్యున్నతికి, వారికి రాజకీయ, ఆర్థిక, సాంఘికంగా సమాన అవకాశాల సాధనలో మహిళలకు తన వంతు సహకారం అనునిత్యం ఉంటుందని పవన్ కళ్యాణ్ చాలా సార్లు చెప్పారన్నారు. మన దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడైనా మహిళల సమస్యల గురించి ముందుగా గొంతెత్తే వ్యక్తి పవన్ కళ్యాణ్ .పాకిస్థాన్ , బాంగ్లాదేశ్ దేశాలలో హిందూ సోదరీమణులు ఎలాంటి కష్టాలు పడుతున్నారో ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ . తనను గెలిపించిన పిఠాపురం ఆడపడుచులకు సామూహిక వరలక్ష్మీ వ్రతంలో భాగంగా సారె రూపంలో దాదాపుగా 12 వేల చీరలను పంచిపెట్టారు. మన దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అని , శాసనసభలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని , మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి అని పవన్ కళ్యాణ అనేకసార్లు చెప్పారు. మహిళల అభివృద్ధి కాదు, మహిళల ద్వారా అభివృద్ధి" అనే నినాదంతో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "నారీ శక్తి వందన్ అధినియం" పేరుతో లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభలలో 33% (మూడో వంతు) మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదింపజేశారు . అలాగే బాలికల కోసం బేటీ బచావో-బేటీ పఢావో , మహిళల కోసం ఉజ్వల యోజన , ముద్ర యోజన లాంటి అనేక కార్యక్రమాలు ఎన్డీయే కూటమి తీసుకొచ్చిందన్నారు.

# మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్

### కస్తూరిభా కళాక్షేత్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 8)

మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్ అన్నారు. కస్తూరిభా కళాక్షేత్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. 1986-87లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ చైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

**ఓర్పు నేర్పు, సహనం మహిళల సొత్తు : ప్రశాంతిరెడ్డి**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అని అన్నారు. తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధైర్యం, ఆత్మ గౌరవంతో ఏద్కైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని ఆమె మహిళలను చైతన్యపరిచేలా స్ఫూర్తివంతమైన సందేశాన్నిచ్చారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషిచేశారన్నారు. ప్రభుత్వాలన్నీ కూడా మహిళలకు అండగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రతిఒక్కరూ వీటిని అందిపుచ్చుకుని ఉన్నతంగా జీవించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు.

**చదువుతోనే సమానత్వం : అబ్దుల్ అజీజ్**

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. తల్లి పాదాల చెంత మోక్షం లభిస్తుందని ఇస్లాం బోధిస్తున్నట్లు మహిళల ఔన్నత్యాన్ని వివరించారు. ఎన్‌టిఆర్ ఒక తండ్రిలా ఆలోచించి ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, రాజకీయంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించి జిల్లా పరిషత్, పంచాయతీ, మున్సిపల్ పాలకవర్గాల్లో మహిళలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. నేడు దేశవ్యాప్తంగా బేటీ పడావో...బేటీ బచావో కార్యక్రమం జరుగుతుందని, ఆడబిడ్డలందరూ బాగా చదువుకోవాలని, విద్యతోనే మహిళల అభ్యున్నతి, సమానత్వం సాధ్యమని అజీజ్ అన్నారు. ఆడపిల్లలను చదివించే బాధ్యతను తల్లులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**మహిళలకు రూ.440 కోట్లు మెగా చెక్కులు పంపిణీ**

మహిళలకు స్వశక్తితో జీవించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్‌డిఎ ద్వారా 814 స్వయంసహాయక గ్రూపులకు 133 కోట్లు, 25470మందికి స్త్రీ నిధి రుణాలు 171.07 కోట్లు, విఒఆర్‌ఎఫ్ లోన్లు రూ.50లక్షలు, ఎంఎస్‌ఈ మరియు ఎస్‌ఎంఈ లోన్లు 35లక్షలు, మెప్మా ద్వారా 184 ఎస్‌హెచ్‌జిలకు 17.08 కోట్లు, రాపిడో బైక్‌లు, జీవనోపాధులకు, రిసోర్స్‌పర్సన్స్‌కు, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా పిఎంఈజిపి పదిమందికి రూ.1.02 కోట్లు, చేనేత, జౌళిశాఖ ద్వారా 23మందికి 19.50లక్షల ముద్రారుణాలు, లీడ్‌బ్యాంకు ద్వారా పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 41మందికి 41 లక్షలు, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద ఏడుగురికి 1.80కోట్లు, కిసాన్ క్రెడిట్‌కార్డు పశుసంవర్ధక, మత్స్యశాఖ రైతులు 456మందికి 3కోట్లు, పిఎం సూర్యఘర్ పథకం ద్వారా 104 మందికి 1.95కోట్లు, 5027మందికి ముద్రారుణాల కింద 67కోట్లు, సుకన్య సమృద్ధియోజన కింద 925మందికి పాస్‌బుక్‌లు, అంధులకు ఆర్థిక అసరాస్యత పుస్తకాలు ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# కూటమి పార్టీల ఆత్మీయ సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 8)

ఆదివారం ఉదయం 10 గంటలకు గుడ్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరగనున్న కూటమి పార్టీల ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఉదయం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న సందర్భంగా గుడ్లూరు మండలంలో నియోజకవర్గస్థాయిలో కూటమి పార్టీ నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. అదే విధంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని సుమారు 150 మంది వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కావున నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, మేకల మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, రావూరి వేణు, చిత్తారి మల్లికార్జున, మేకపోతుల రాఘవులు, జొన్నలగడ్డ రమణమ్మ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జార్జి విద్యాసంస్థల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ , ప్రముఖ గైనకాలజిస్ట్ బాలాజీ హాస్పిటల్స్ అయినటువంటి డాక్టర్ సుధీర ప్రియదర్శిని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు తమ సందేశంలో ఎంతో మంది మహిళా మణులు గురించి వారు చేసిన గొప్ప పనుల గురించి తెలిపారు మహిళ ఒక తల్లిగా చెల్లిగా భార్యగా సమాజంలో రాణిస్తుందని తెలిపారు. డాక్టర్ సురేష్ గారు తమ సందేశంలో జీవితం ఆరంభం నుంచి అంతం వరకు అనుక్షణం మన జీవితాలలో భాగమై మన కష్టాలలో సుఖాలలో అడుగడుగునా తోడుండే మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతి ప్రదానం అందజేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు డీన్ డాక్టర్ మస్తానయ్య వివిధ విభాగాధిపతులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు.

# పెన్షనర్ల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 8)

పొదిలి పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమం సీనియర్ పెన్షనర్, పెన్షనర్స్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి డి దానమ్మ అధ్యక్షతన జరిగింది. సమాజంలో మహిళలకు అన్ని రంగాలలో సమానత్వము కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. మహిళలను అందరూ ప్రేమతో,ఆప్యాయతతో, ఆదరణతో కొనియాడినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత ఏర్పడుతుంది అని చెప్పారు. సీనియర్ మహిళా పెన్షన్లు అయిన దుర్గావతి, విజయలక్ష్మి, సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు దౌర్జన్యాలు తొలగిపోతే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు వస్తాయని తెలిపారు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి " మహిళ జన్మకు వందనం " అనే కవితను ఆలాపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏ బాదుల్లా, మదార్ వలి, వీరా రెడ్డి , సుబ్బారావు, మోహన్ రావు, డిఎల్ నరసింహారావు, ఇతర పెన్షనర్ సంఘ నాయకులు, పెన్షనర్లు పాల్గొన్నారు. అనంతరం పదిమంది మహిళా పెన్షనర్లకు శాలువులతో సన్మానం చేశారు.

# పబ్లిక్ టాయిలెట్లు నిర్మించిన మేస్త్రిని సన్మానించిన పంచాయతీ సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 8)

కంభం మండలం కందులాపురం సచివాలయం వెనుక నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభించిన తరువాత ఆ టాయిలెట్లు తన కూలీల సహాయంతో చెప్పిన సమయానికి నిర్మించి ఇచ్చిన నాగేళ్ల జర్మియా మేస్త్రిని పంచాయతీ సిబ్బంది కొట్టబట్టలు ఇచ్చి మర్యాదపూర్వకంగా శాలువా సన్మానించారు. సామాన్య మేస్త్రి అని చూడకుండా మమ్మల్ని అదేపనిగా గుర్తుపెట్టుకొని సన్మానించినందుకు ఆనందంగా ఉందని నన్ను సన్మానం చేసిన సర్పంచికి సిబ్బందికి వార్డు మెంబర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మేస్త్రి నాగేళ్ల జర్మియా ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో సునీత (పంచాయతీ సెక్రటరీ )కందులాపురం సర్పంచ్ బత్తుల రజిని, పంచాయతీ సిబ్బంది వార్డు మెంబర్లు పలువురు పాల్గొన్నారు.





# మహిళా పోలీసులకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 8)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. సిఐ సంగమేశ్వరరావు, ఎస్ఐ అజయ్ కుమార్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళా సిబ్బంది సేవలను కొనియాడారు. వారి కృషి పోలీస్ విభాగానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే దొరవారి సత్రం జడ్పీ గర్ల్స్ హాస్టల్‌లోని బాలికలకు బహుమతులు బహూకరించి అందరి విద్యార్థులకు స్వీట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

## చోద్యం చూస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

## ప్రాణాలు పోతేనే స్పందిస్తారా

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 8)

పొదిలి పట్నంలోని ప్రధాన రహదారిలో ఆంధ్ర బ్యాంక్ వీధిలో వీరభద్ర స్వామి గుడి ఎదురుగా మహాలక్ష్మమ్మ గుడి పక్కన నిత్యం రద్దీగా ఉండే సమయంలో ఒక ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో వరిగింది. పురాతన కాలంనాటి ఇనుప విద్యుత్తు స్తంభం కరోనాకి ముందు ఒక వడ్ల లారీ ఢీకొట్టగా అప్పట్లో విద్యుత్ స్తంభం వంగింది. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనతో అప్పట్లో లారీ వడ్లు కూడా చెడిపోయాయి. విద్యుత్ స్తంభం తగిలిన కారణంతో అప్పటి లైన్‌మెన్ లారీ డ్రైవర్ వద్ద సుమారు ఏడు వేల రూపాయలు నగదు తీసుకున్నారు. తాజాగా శనివారం ఒక వాటర్ ట్యాంకరు ట్రాక్టర్ తగలడంతో అది మరింత వంగి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ ప్రత్యామ్నాయంగా విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసేందుకు విద్యుత్ అధికారులు కానీ స్థానిక విద్యుత్ సిబ్బంది, అధికారులు గానీ, దుకాణాల యజమానులు సహకరించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ఓ ప్రాణంపోతే తప్ప విద్యుత్‌శాఖ అధికారులు, స్థానిక వ్యాపార సంస్థల యజమానులు స్పందిచరేమో వేచి చూడాలి మరి...!

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మార్చి 8 ఉత్సవం కాదు, మహోజ్వల పోరాట ఘట్టం




## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 8)

ఏదైనా ప్రజా ఉద్యమ చరిత్రను మరుగున పర్చాలన్నా, దాని స్ఫూర్తిని చంపేయాలన్నా దాన్ని ఉత్సవంగా మారిస్తే సరిపోతుందని పాలకులు అన్ని దేశాల్లో ప్రయత్నిస్తూనే ఉన్నారు. దానికి ఉదాహరణ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినమైన మార్చి ఎనిమిదికంటే మరొకటుండదు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక మల్లయ్య లింగం భవన్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభకు సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు యం. విజయ అధ్యక్షతన జరిగిన సభలో ఈశ్వరయ్య మాట్లాడుతూ సరిగ్గా మనం గమనిస్తే దీన్ని వక్రీకరించినంతగా మరొక రోజు మనకు కనిపించదు. పద్దెనిమిదో శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం విస్తరించిన నేపథ్యంలో ప్రధానంగా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికులపైన శ్రమదోపిడీ కూడా అంతగానే విస్తరించింది. మహిళా కార్మికులైతే పనిచేస్తున్న చోట, ఇంట్లోనూ దోపిడీ, హింసనూ ఎదుర్కోవాల్సి వచ్చింది. బట్టల మిల్లుల్లో పనిచేసే స్త్రీలు అయితే రోజుకు పదహారు గంటల పాటు బలవంతంగా పనిచేయాల్సి వచ్చింది. గాలి, వెలుతురుతో పాటు ఇతర సదుపాయాల లేమి వల్ల వారు తీవ్రమైన అనారోగ్యానికి గురై ప్రధానంగా కంటిచూపును కోల్పోయారు. తమ చంటి పిల్లలకు పాలివ్వకుండా నిరంతరాయంగా పనిచేయాల్సి రావడం వల్ల మరుగుదొడ్లల్లో పిల్లలకు చాటుగా పాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలీ చాలని వేతనాలు, లైంగిక వేధింపులు అనేక రూపాల్లో అవమానాలు, అణచివేత నిత్యకృత్యమైన తరుణంలో మహిళా కార్మిక లోకాన్ని ఉద్యమించక తప్పని స్థితికి నెట్టివేశాయి. ఈ నేపథ్యంలోనే 1908 మార్చిలో న్యూయార్క్‌లో 15వేల మంది మహిళా కార్మికులు పని గంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనమందించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవుకై, పిల్లల బాగోగులు, వారికి ఉచిత విద్యను అందించడం, ఓటింగు హక్కులు కల్పించాలని, పనిచేసే చోట మెరుగైన పరిస్థితులను ఏర్పర్చాలని మహా ప్రదర్శనను నిర్వహించారు. చారిత్రాత్మకమైన ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా మహిళలను మరింత సంఘటిత పరిచేలా, నిర్మాణాత్మకమైన పోరాటాలకు పురికొల్పేలా చేసింది. నిజానికి ఈ గొప్ప పరిణామం వెనుక అర్ధ శతాబ్దానికి పైగా సాగిన అనేక అసంఘటిత పోరాటాలు, చరిత్రకు చేరని ఎన్నో ఘటనలు ఉన్నాయి. అమెరికన్ సోషలిస్టు పార్టీ, జర్మనీకి చెందిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు క్లారా జెట్కిన్‌తో పాటు రోజా లగ్జెంబర్గ్ లాంటి వాళ్లు భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మహిళా శక్తిని సమీకరించి క్రియాశీలకంగా వ్యవహించారు. అమెరికన్ సోషలిస్టు పార్టీ మొదటగా మహిళా ఉద్యమ స్ఫూర్తిని చాటేలా ఫిబ్రవరి 28ని మొదటి మహిళా దినంగా ప్రకటించింది. నేడు జరుపుకుంటున్న మార్చి 8ని 1910లో కోపెన్ హెగెన్‌లో క్లారా జెట్కిన్ ప్రతిపాదించగా వంద దేశాల ప్రతినిధులు అమోదించారు. 1911 మార్చ్ 25న న్యూయార్క్ నగరంలో ట్రయాంగిల్ అగ్ని ప్రమాదంగా ప్రసిద్ధమైన అక్కడి బట్టల మిల్లులో జరిగిన భారీ అగ్ని ప్రమా దంలో 146 మంది ప్రధానంగా 123 మంది మహిళా కార్మికులు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ మొత్తంలో కూడా 14 నుండి 23 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా కార్మికులే ఎక్కువగా ఉన్నారు. అదే కాలంలో ముంచుకొచ్చిన మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచవ్యాప్త శాంతిని కాంక్షిస్తూ రష్యన్ మహిళలు నినదించారు. మొత్తంగా మార్చ్ 8 అనేది ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక మహిళా పోరాట దినంగా ప్రాచుర్యం పొంది, ముందు తరాలను మరింతగా ప్రేరేపించి పోరాట జెండాను విడవకుండా సమాన హక్కులు, స్వేచ్ఛకై మహిళా విముక్తికై ఎలుగెత్తేలా నిలిచిపోయింది. 1975 నుండి ఐక్యరాజ్య సమితి కూడా ఈరోజు ప్రాధాన్యతను గుర్తించి ప్రతిఏడాది ఏదో ఒక కొత్త నినాదంతో ఈ పోరాట దినాన్ని జరుపుకోవడం ప్రారంభించింది. ఇంతటి సుదీర్ఘమైన, చైతన్యవంతమైన, ఉద్వేగభరితమైన చరిత్ర కలిగి సగం ప్రపంచానికి సంబంధించిన రోజును 'ఉత్సవం'గా మార్చే పనికి ప్రయత్నాలు ప్రపంచీకరణకు అడుగులు పడడంతోనే మొదలైనా ఆయా దేశాల్లోని భూస్వామ్య వర్గాలు, మత చాందస శక్తులు, పెట్టుబడిదారులు కొత్త చరిత్రను నిర్మించిన మహిళా ఉద్యమ చైతన్యాన్ని నీరుగార్చేలా, దారితప్పించేలా నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో ముడిసరుకులకై సహజ వనరుల వేటలో, మార్కెట్ విస్తరణలో భాగంగా మహిళా శ్రమను చౌకగా పొందే దోపిడీ యత్నాల్లోనూ మహిళా దినం మరింత పలచబడింది. స్త్రీని విలాస వస్తువుగా చూసిన భూస్వామ్యం, సరుకుగా మార్చిన పెట్టుబడి వీటన్నింటికి తార్కిక లెజిటిమసీని ఇచ్చిన మత గ్రంథాలు, మహిళా ఉద్యమాన్ని కొత్త రూపాల్లో అణచివేస్తున్నాయి. ఎన్ని రూపాల్లో అణచివేయవచ్చో, ఎన్ని రంగాల్లో అణిగిమణిగి ఉండేలా చేయవచ్చో వాటన్నిటికి కట్టుబాట్లు, సిద్ధాంత రూపాలను అన్ని మత గ్రంథాలు బోధించాయి. సంఘంలో ఆమె స్థానమంటూ ప్రత్యేకంగా ఏమీలేదని, పురుషుడి వల్లే ఆమె స్థానం నిర్ణయించ బడుతుందని, తనంతట తానుగా తన ఉనికిని వ్యక్తిగా చాటుకునే అవకాశమే లేకుండా సామాజిక అణచివేత కొనసాగుతున్న నేపథ్యంలోనే పెట్టుబడుల ప్రవాహం, మార్కెట్ విస్తరణతో కొత్త రూపంలో అదే స్థితిని కొనసాగించేలా 'ఉత్సవ' నినాదాలు ఊపందుకున్నాయి. భారతదేశ సందర్భంలో అయితే స్త్రీని దేవతీకరించి, ఆదర్శీకరించి ఉత్తమ గుణాలు కలిగిన వ్యక్తి అని కీర్తించే బ్రాహ్మణీయ సంస్కృతి వారిని మరింతగా ఒంటింటి కుందేళ్లుగా మార్చి వేసింది. ప్రశ్నించడాన్ని, స్వేచ్ఛకై ఎలుగెత్తడాన్ని బరితెగింపుగా ప్రచారం చేస్తూ మరింత అణచివేతను అమలు చేస్తున్నది. మరోవైపు నూతన ఆర్థిక విధానాల అమలు తర్వాత వినియోగదారీ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగిపోయి మహిళలపై మరింతగా ఇంటాబయటా హింస పెరిగి పోయింది. ప్రభావవంతమైన సినిమా మాధ్యమంలో, మీడియా వ్యాపార ప్రకటనల్లో స్త్రీల చిత్రీకరణ వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా, కేవలం పురుషున్ని సంతోషపెట్టే శారీరక నిర్మాణంగానే చూపించడం పెరిగిపోయింది. ఐటమ్ సాంగ్స్ సంస్కృతి వికృతి రూపం తీసుకుని స్త్రీని కేవలం వినోద వస్తువుగా స్థిరపరిచే వ్యాపార ధోరణి ప్రమాదకర స్థితికి చేరుకున్నది. యాసిడ్ దాడులు, పెట్రోల్ పోయడాలు, నడి బజారులో నరికి వేయడాలు, లైంగికదాడుల ఘటనలు యథావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. మైదాన ప్రాంతాల్లో స్త్రీలపై జరిగే అనేక ఘోర వృత్తాంతాలు కొన్నైనా వెలుగు చూసే అవకాశమున్నా అడవుల్లో ఆదివాసీ పల్లెల్లో ఆదివాసీ మహిళలపై మిలటరీ బలగాలు ఒక అణచివేత సాధనంగా రేప్‌ను ప్రవేశపెట్టిన దుర్మార్గం బయటి ప్రపంచానికి పూర్తిగా తెలియడం లేదు. 'నిర్భయ' చట్టం వచ్చిన తర్వాత మహిళలపై ఇరవైఏడు శాతం లైంగికదాడులు అధికంగా నమోదయ్యాయి. ఇన్ని దుర్మార్గాలు ఇంటా బయటా మహిళలపై జరుగుతుంటే పాలకులు నినాదాలకు పరిమితమయ్యారు. 'బేటీ బచావో..బేటీ పడావో' నినాదమిచ్చిన మోడీ అనుచరగణం అంతా స్త్రీలు కురుచ దుస్తులు ధరిస్తున్నారనో, దేశ సంస్కృతిని మంట గలుపుతున్నారనో వీధుల్లో వీరంగం సృష్టిస్తూ సాంస్కృతిక పోలీసింగ్‌కు పాల్పడుతున్నారు. సనాతన వాదులంతా పితృస్వామ్య, బ్రాహ్మణీయ విలువలు మరింత బలపడేలా తమ ఎజెండాకు పదును పెడుతున్నారు. 'నస్త్రీ స్వాతంత్ర మర్హతి' అని చెప్పిన శాస్త్రాల సంఘ్ పరివార్ పెద్దలు స్త్రీలు వంటింటికే పరిమితం కావాలని బాహాటంగానే ఘోషిస్తున్నారు. వ్యక్తులుగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవించే హక్కులను నిరాకరించి 'శాస్త్రాల'నుసారం, మతం విధించిన పరిమితులకు లోబడి నడుచుకోవాలని ఈ శక్తులు నిర్దేశిస్తున్నాయి. శిశు మందిరాలల్లో చదువులు స్త్రీలకు శిలాశాసనాలను విధిస్తున్నాయి. జాతీయ వాదం పేరుతో హిందూ బ్రాహ్మణీయ ఫాసిజంను అమలు పరుస్తూ మహిళల సాంస్కృతిక హక్కుల్ని అణచివేస్తున్నాయి. ప్రతి ప్రభాతాన టీవీ ఛానల్ల నుండి ప్రవహించే ప్రవచనాలన్నీ స్త్రీల చుట్టూ సనాతన ఇనుప కంచెలను వేస్తున్నాయి. భక్తి పేరుతో సృజనాత్మకత లేకుండా పారాయణాలను చేయిస్తూ మహిళ మనోవికాసానికి అడ్డుగోడల్ని నిర్మిస్తున్నారు. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధ వైఖరిని అలవర్చుకొని ఆధునిక జీవన శైలిని ప్రదర్శించే మహిళలను ప్రాశ్చాత్య సంస్కృతికి బానిసలయ్యారంటూ ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర వ్యక్తిత్వాన్ని, ఉన్నతమైన అభిప్రాయాలను కలిగి ఉండి తమ జీవితాన్ని తామే నిర్ధేశించుకుంటామంటే సహించని 'సంఘ' జీవులు వీరు. ఫ్లవర్ వాజ్‌లో పువ్వుల్లా, షో కేసుల్లో బొమ్మల్లా ఉండాలని అనుకువ, వినయం, విధేయతల చాటున స్త్రీలను తోలుబొమ్మలుగా ఆడించే ఈ శక్తులకు స్త్రీలు స్వేచ్ఛగా ఆలోచించడం, స్వేచ్ఛాయుత జీవితం గడపడం కంటగింపుగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి స్థితి నెలకొని ఉంటే పాలకులకు, వాళ్లు ఊడిగం చేస్తున్న కార్పొరేట్స్‌కి ప్రతి సందర్భంలోంచి పైసలు పిండుకోవడం కావాలి. 'ఉత్సవ విగ్రహం' అనే మాట ప్రజా బాహుళ్యంలో బహుళ ప్రచారం పొందినది. ఉత్సవ విగ్రహమనేది ప్రయోజనకరమైనది కాదని, అది ఉత్త విగ్రహమేనని దాని సారాంశం. ఏదైన చారిత్రక సన్నివేశాన్ని, పోరాట స్ఫూర్తిని, చైతన్యాన్ని, విముక్తి పథాన్ని చూపించే శక్తి ఉన్న ఏ సందర్భాన్నైనా వక్రీకరించి, బలహీనపరిచి తమ ప్రయోజనాలకు, తాము రక్షణగా నిలబడ్డ వారి ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా చూసుకుంటారు పాలకులు. సరిగ్గా మార్చ్ 8ని కూడా అలాగే మార్చి వేశారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆర్భాటం చేస్తున్నారు. కార్పొరేట్స్, ఆస్తిపర వర్గాల మహిళలు, ఉన్నతోద్యోగ స్థానంలో ఉన్నవాళ్లు, అధికార పీఠాల్లో వారందరికి ఇది ఏనాడో ఉత్సవమైంది. న్యూ ఇయర్ లాగానో, వాలైంటైన్స్ డేలాగానో మార్చివేసి కేక్ కట్ చేయడానికి, అభినందనలు చెప్పుకోవడానికి పార్టీలు చేసుకునే స్థాయికి దిగజార్చారు. ఫ్యాషన్ పరేడ్లు, వంటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించి స్త్రీని 'దేవత' అని, భూదేవంత 'సహనశీలి' అని కుటుంబ బరువును, బయటి భారాన్ని నెత్తిన వేస్తున్నారు. పావలా వడ్డీలు, కుట్టుమిషన్లు, బ్యూటీ పార్లర్లు, ఫ్యాషన్ డిజైనింగ్లను నేర్పి వాటినే 'మహిళా సాధికారత'గా ప్రచారం చేసుకుంటున్నారు. వీటికి తోడు 'ఉత్సవం' అయితే కాస్మోటిక్స్, ఫ్యాషన్ దుస్తులను ఉత్పత్తి చేసే కార్పొరేట్స్‌కి అది కాసులపంటగా మారుతుంది. పండుగలా జరుపుకునే రోజులు పోరాటాలను, త్యాగాలను, విముక్తి పథాలను గుర్తుకు తెస్తాయంటారా? రెక్కలు ముక్కలు చేసుకొని కంపెనీల్లో కాలిపోతున్న మహిళా కార్మికులు, అసంఘటిత రంగంలో కునారిల్లుతున్న అసంఖ్యాక మహిళలు, కుదేలైన వ్యవసాయంలో రుణగ్రస్తులై బతుకులెల్లదీస్తున్నవారు ఇంటికే పరిమితం చేయబడి బయటి ప్రపంచాన్ని కనే అవకాశం లేనివాళ్లంతా తమ చుట్టూ అల్లుకున్న దోపిడీ కంచెల్ని బద్దలుకొట్టి విముక్తి గీతం పాడుకోవడం కోసం ఉద్దేశించబడినది ఈ శ్రామిక మహిళా పోరాట దినం. మహిళల్ని పరాయీకరించి బానిసలుగా చేసిన, వారి శ్రమశక్తిపై పురుషులకు అధికారమిచ్చిన కుల, మత, పితృస్వామిక చట్రాలను కూల్చివేయకుండా ఉండడం కోసం, వస్తు వ్యామోహపు ప్రవాహంలో కొట్టుకుపోయేలా చేయడం కోసమే పోరాట దినం ఉత్సవమైంది. శ్రమ విముక్తి పోరాటంతోనే మహిళా విముక్తి దాగి ఉందన్న సత్యాన్ని మరుగున పరిచేందుకు పోరాటాన్ని నీరుగార్చి 'వేడుక'ను చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే గనుక అన్ని దినోత్సవాల్లాగే మార్చి8 కూడా మారిపోతుంది. దీన్ని ప్రతిఘటించడమే మహిళల కర్తవ్యం అని మహిళలకు ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సభలో సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు యస్. రావమ్మ, కార్యదర్శి కె. అనంతలక్ష్మి మాట్లాడారు. ఈ సభలో ఆర్. లక్ష్మి, యం. ప్రమీల, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాస్, ఏ. పి. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం

**చంద్రబాబు దార్శనికతతోనే స్వయం సహాయక సంఘాల వృద్ధి**

**ఎన్టీఆర్ మహిళలకు కల్పించిన ఆస్తి, రాజకీయ హక్కులతో విప్లవాత్మక మార్పులు**

**మహిళా దినోత్సవం సందర్భంగా ఆటోలు, కుట్టు మిషన్లు పంపిణీ**

**పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



(షణ్ముఖ వెలుగు, నరసరావుపేట, మార్చి 8)

అన్నింటా సగం... అభివృద్ధిలో సగం అన్నట్లు దూసుకు పోతున్న మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నామని పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను సందర్శించిన మంత్రి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. వ్యాపారాలు జరుగుతున్న తీరు... లాభ, నష్టాల వ్యవహారాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలను అందించడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మహిళలందరికీ మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దార్శనిక ఆలోచనలతో ఎంతోమంది మహిళలు స్వయం సహాయక సంఘాల చేయూతతో ఆర్థిక వృద్ధి సాధించారని గుర్తు చేశారు. ఎస్ హెచ్ జీల విషయంలో గతంలో కొంతమంది హేళనగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసిన మంత్రి.., నేడు బలమైన ఆర్థిక వ్యవస్థలుగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఎదగడం మహిళలు అందరికీ గర్వ కారణమన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో జరిగిన మహిళలపై దాడులు, పని దోపిడీ, వారి త్యాగాలకు గుర్తుగా 110 సంవత్సరాల క్రితం డెన్మార్క్ లో ప్రారంభించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం.., నేటి తరం మహిళల్లోనూ స్ఫూర్తిని నింపుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహిళలకు హక్కులను కల్పిస్తే... మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో పోటీ చేసే అధికారం కల్పించడం ద్వారా ఎన్టీ రామారావు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి ప్రస్థానంలో తనదైన ముద్ర వేసిందన్నారు. పురుషులతో అన్ని రంగాల్లో పోటీ పడాలని భావిస్తున్న నేటితరం మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ విప్లవంతో... మగవారితో సమానంగా సంపాదిస్తూ తాము కూడా దేనిలోనూ తక్కువ కాదని నిరూపించారని ప్రశంసించారు. బాల్య వివాహాలను, అత్యాచారాలు, దాడులను ఎదుర్కొంటూ వారు ఎదుగుతున్న తీరు అభినందనీ యమన్నారు. ఆటోలు, కుట్టు మిషన్లతో ఆర్థిక చేయూత సాధించాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లాకు చెందిన పలువురు మహిళలకు మంత్రి గొట్టిపాటి ఎలక్ట్రిక్ ఆటోలు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక చేయూత కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆటోలు, కుట్టు మిషన్లతో ఆర్థిక చేయూత సాధించాలని లబ్ధిదారులను మంత్రి ప్రోత్సహించారు. అదే విధంగా విస్తరాకుల పరిశ్రమలు వంటివి గ్రామాల్లో మరిన్ని ఏర్పాటు చేస్తే అనేక కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ఆ దిశగా ఆలోచించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు, ఇతర కార్యక్రమాలు జరిగేప్పుడు మహిళలు నిర్వహించే పరిశ్రమల నుంచే కొనుగోళ్లు జరిగేలా తాము ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద్ బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తితో పాటు పలువురు అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

## వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 8)


మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ...పోలీసులకు ఫిర్యాదు అందజేశారు వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున. నెల్లూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఫిర్యాదు అందించారు. ఈ నెల 5వ తేదీ జనసేన నేతలు... మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారని సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ.. మెమొరాండం అందజేశారు. ఈ విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని.. ఈ ఘటన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐని కోరారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మీడియా తో మాట్లాడుతూ..ఈరోజు వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు.. జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం పై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈనెల 5వ తేదీ జనసేన నేతలు నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ లో మాజీ సి యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసిస్తూ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. సోషల్ మీడియాలో చిన్న చిన్న పోస్టులు పెట్టిన కారణంగా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మాజీ సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తూ తూతూమంత్రంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకుంటారని.. విశ్వాసం వ్యక్తం చేసి ఫిర్యాదు చేశామని తెలిపారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఒక్క చోట కూడా డిపాజిట్ కూడా దక్కించుకోకుండా దారుణంగా ఓడిపోయిన చరిత్ర పవన్ కళ్యాణ్‌ది అని అన్నారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీని.. తెలుగుదేశం పార్టీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టి 21 సీట్లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో 151 యొక్క స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి.. జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. మా నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు వారి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..కార్యకర్త జగన్మోహన్ రెడ్డి గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు. కూటమి నేతలు ఇలాంటి చర్యలు కొనసాగిస్తే.. వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా.. యువతను అంతా ఏకం చేసి.. జిల్లాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డగా మారుస్తానన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డి వైసిపి ఆర్యవైశ్య విభాగం నాయకులు చీరల కిషన్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 8)

మండల ఆర్య వైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉన్నత స్థాయి గురించి మాట్లాడుతూ వివిధ రకములైన ఆటలు పాటలతో మహిళలందరూ జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి ఉలవపాడు మండల ఆర్యవైశ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు పొన్నూరు పావని, ఉపాధ్యక్షురాలు పేర్ల శ్రీలక్ష్మి, కార్యదర్శి ఆకుల జయశ్రీ, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు బాపనపల్లి లక్ష్మీ ప్రసన్న ,ఉపాధ్యక్షురాలు తూను గుంట్ల హేమలత, ఉలవపాడు మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి తూనుగుంట్ల దివ్యనంద గుప్త, కమిటీ సభ్యులు వక్కలగడ్డ మణికంఠ (అయ్యప్ప) పాల్గొన్నారు.



# పూలే, ఎన్టీఆర్ బాటలో మహిళల కోసం చంద్రబాబు పదింతలు కృషి

## వినుకొండ మహిళా దినోత్సవ వేడుకలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు






(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 8)

జ్యోతిరావు పూలే, ఎన్టీఆర్ బాటలో రాష్ట్రంలో మహిళా సాధకారిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పదింతలు కృషి చేస్తున్నారని ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నాడు జ్యోతిరావు పూలే దంపతుల సంస్కరణ ఉద్యమంతో మహిళా సాధికారితలో విద్య అవసరం గురించి తెలిపారని వారి సంకల్పాన్ని ఆడవారికి ఆస్తి హక్కు ద్వారా ఎన్టీఆర్ ముందుకు తీసుకుని వెళ్లారన్నారు. అదేబాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రగతిపథాన ముందుకు నడిపిస్తున్నారన్నారు. శనివారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తెలుగింటి ఆడపడుచులు, మాతృసమానులైన మహిళామణులకు జీవీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన జీవీ మహిళా సాధికారిత, వారికి రక్షణ తెలుగుదేశం సిద్ధాంతాల్లో ఒకటిగా పేర్కొన్నారు. మహిళల సాధికారితతోనే రాష్ట్రం, దేశంలో అభివృద్ధి నమ్మి డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి.. దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దింది ఘనత సీఎం చంద్రబాబుది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఉన్న మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఇటీవలి రాష్ట్ర బడ్జెట్‌లో మహిళాశిశు సంక్షేమానికి రూ. 4,332కోట్లు కేటాయించిడం, దీపం-2 పథకం ద్వారా 90 లక్షల మంది మహిళలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రాయితీ రుణాలు సాధికారితస్వప్నంలో భాగంగా చేస్తున్నవే అన్నారు. మహిళలకు ఎక్కడ గౌరవం, సంతోషం ఉంటాయో, ఎక్కడ చట్టాల్ని గౌరవిస్తారో అక్కడ అభివృద్ధి ఉంటుందన్నారు. తమ ప్రభుత్వంలో ఇళ్లు, ఇంటి పట్టాలు ప్రతిదీ కూడా మహిళల పేరుతోనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలన్న లక్ష్యంలో భాగంగా మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళలకు ర్యాపిడో వాహనాలు అందించడం వారికి ఉపాధి అవకాశాల్లో కొత్తశకానికి నాందిగా పేర్కొన్నారు. తద్వారా మహిళలకు ఉపాధి, రక్షణ రెండూ లభిస్తాయన్నారు. మహిళా హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఈ సందర్భంగానే తన విజయాలు బాటలు వేసింది, ఆది గురువుగా నిలిచింది తన మాతృమూర్తి అని గుర్తు చేసుకున్నారు. ఆమెతో పాటు అక్క ఎంతో చేశారన్నారు. అలాంటి అక్కచెల్లెమ్మలు అందరికీ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మహిళా కౌన్సిలర్లు, మహిళా ప్రజాప్రతినిధులు, తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన బహుజన్ టీచర్స్ అసోసియేషన్




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 8)

మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ టీచర్స్ అసోసియేషన్ ఉలవపాడు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బిటిఏ మండల అధ్యక్షుడు తున్నేపల్లి శీను అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఉలవపాడు గ్రామ సర్పంచ్ మానికల నాగలక్ష్మి, ప్రత్యేక అతిథులుగా కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య ఉలవపాడు మండల విద్యాశాఖ అధికారి పివి రమణయ్య, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ ప్రసాద్ చాకిచర్ల పెద్ద పట్టపు పాలెం ప్రధానోపాధ్యాయులు సలీం భాషా హాజరయ్యారు. కార్యక్రమాన్ని మహిళా హక్కుల ప్రధాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్, అతిధులు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, జ్ఞాపికలతో గౌరవించారు అనంతరం సర్పంచ్ నాగలక్ష్మి, ఉపాధ్యాయురాలు దార సువార్తమ్మను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. బి టి ఏ మండల ప్రధాన కార్యదర్శి డి మురళీమోహన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ , టిడిపి నాయకులు సింగయ్య మాజీ సర్పంచ్ దార్ల కోటేశ్వరరావు, లిటిల్ ఏంజిల్స్ కరెస్పాండెంట్ రత్నకుమార్, బి టి ఏ జిల్లా నాయకులు దన్నాసి శోభన్ బాబు సుదర్శ ప్రభాకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దార్ల కోటేశ్వరరావు పాల్గొనగా కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.





# ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి నిధులు కేటాయించాలి

**అన్ని డిపార్ట్మెంట్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలి**

**విశ్వవిద్యాలయాల్లో కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలి**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 8)

అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మల్లయ్య లింగం భవన్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఏర్పాటుచేసిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నేటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదని తక్షణమే వాటికీ నిధులు కేటాయించి యూనివర్సిటీ పూర్తిచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని డిపార్ట్మెంట్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పీజీ చదువుతున్న విద్యార్థులకు కామన్ పీజీ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో కిటకిటలాడుతున్న విద్యార్థుల నుండి నేడు విద్యార్థులు లేక డిపార్మెంట్లు మూసివేసే ప్రసిద్ధికి తీసుకువచ్చింది అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో యువగలం పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చిన మాట మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేస్తాం జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన విశ్వవిద్యాలయాలలో చేరలేక ఇక్కడ ఉన్న విద్యార్థులు వేరే జిల్లాలో సీటు వస్తే అక్కడకు పోలేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 తీసుకురావడం వల్ల కేవలం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రీమార్స్మెంట్ పథకం వర్తింపదని గత ప్రభుత్వం తీసుకువస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 హామీని రద్దు చేస్తామని ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీను అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఇంతవరకు అమలు చేయలేదని మండిపడ్డారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రవేశాల వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన కళాశాలలో చేరలేక ఉన్నత విద్యాశాఖ వారు కేటాయించిన కళాశాలలో చేరాలని తెలియజేయడంతో విద్యార్థులకు ఇష్టం లేక కళాశాలకు వెళ్లలేక మానివేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు విద్యార్థులు లేక భవిష్యత్తులో మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకుండా ఈ ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను గుర్తించి పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్ కళ్యాణ్ రామాంజి, సురేంద్ర, చరణ్ తదితరులు పాల్గోన్నారు.

# పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభించిన సర్పంచ్

**ఎట్టకేలకు పూర్తయిన ఏడాది తరువాత**

**ప్రారంభోత్సవానికి నోచుకున్న టాయిల్లెట్లు**






(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 8)

కంభం మండలం కందులాపురం గ్రామ సచివాలయం వెనుక గత ఏడాది నుంచి ప్రారంభోత్సవానికి నోచుకోకుండా నిరూపయోగంగా పడి ఉన్న పబ్లిక్ టాయిలెట్లు ఎట్టకేలకు కందులాపురం సర్పంచి బత్తుల రజని, సునీత(కందులాపురం పంచాయతీ సెక్రటరీ)ఆధ్వర్యంలో కందులా పురం పంచాయతీ వార్డు మెంబర్లు కలిసి పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభించారు. ఎన్నో నెలలుగా ప్రయాణికులు పబ్లిక్ టాయిలెట్లు లేక చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇకపై ప్రయాణికులకు, పాదచారులకు ఈ పబ్లిక్ టాయిలెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అందరిని దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభించినందుకు పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కందులాపురం పంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## మహిళలకు ఆస్తి హక్కులో సమాన భాగం కల్పించింది టీడీపీ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 8)

డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మహిళా సాధికారతకు కృషి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కందుకూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి మహిళలందరూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం, గమనం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సమానత్వం కోసం సాధికారత కోసం హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తుంది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించారని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలు రుణాలు ఇప్పించి వారి ఆర్థికంగా నిలదొక్కునేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళల కోసం పథకాల ప్రవేశపెట్టిందని, దీపం పథకం ద్వారా మహిళకు ఉచితంగా మూడు సిలిండర్లు అందజేస్తున్నామని, బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో 15000 తల్లికి వందనం పేరుతో జమ చేసేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ పెన్షన్ల రూపంలో వితంతువులకు మహిళలకు 70 రూపాయలు పెన్షన్ అందజేస్తే నేడు అదే పెన్షన్ 4000 రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని, అదేవిధంగా గతంలో ఒంటరి మహిళ పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని బిసి, ఈడబ్ల్యూఎస్ కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టు మిషన్ అందజేయాలని నిర్ణయించిందని, గతంలో తాము కూడా మహిళల కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి కుట్టు శిక్షణ నేర్పించి, సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశామని గుర్తు చేశారు. ముందుగా పురపాలక సంఘంలో డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన మహిళలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి, వారి వ్యాపారం అభివృద్ధికి ఎప్పటికీ తన సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే డ్వాక్రా గ్రూప్ సభ్యులకు భరోసా ఇచ్చారు. కందుకూరు పట్టణంలోని 279 స్వయం సహాయక సంఘాల గ్రూపుల సభ్యులకు సంబంధించి 15.2 కోట్ల రూపాయల చెక్కులను కందుకూరు మండలంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 45 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 5.26 కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో సేవలందిస్తున్న మహిళలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, సేర్ప్ ఏరియా కోఆర్డినేటర్ సింహాద్రి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, మురారిశెట్టి సుధీర్, చుండూరి శ్రీను, డ్వాక్రా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.










# ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 8)

జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండో శనివారం సాంస్కృతిక కార్యక్రమాల 93వ నెల మార్చి 2025 కార్యక్రమాల అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. తొలుత మహిళ గురించి ఏర్పాటు చేసిన పాటల పోటీలలో గాయనీ, గాయకులు పాడిన గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. సేవారంగంలో, విభిన్న రంగాల్లో ప్రతిభా మూర్తులు అయిన మహిళామణులకు ఆత్మీయ పురస్కారం ఇచ్చారు. పురస్కార గ్రహీతలు మహిళా ఉద్యమ నేత తేళ్ల అరుణ, బొమ్మరిల్లు నిర్వాహకురాలు రాజ్యలక్ష్మి , రంగుల ఆర్ట్ గ్యాలరీస్ రంగుల సంధ్య , హక్కుల కోసం పోరాడే బోను దుర్గ , పత్రిక విలేఖరిగా ,స్కూలు నిర్వాహకురాలిగా రెండు పాత్రలు పోషిస్తున్న కుమారి మాధురి లీనాకుమారి, ప్రముఖ న్యూస్ రీడర్ అక్కరపాటి పద్మావతి, ఆరోగ్యానికి సంబంధించిన అవేర్నెస్ క్యాంపులు నిర్వహిస్తున్న ఇంద్రజ్యోతిలను జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం వారు ఆత్మీయ పురస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో దామచర్ల నాగ సత్యవతి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. నాగ సత్యలత మాట్లాడుతూ 92 నెలలు గా ప్రతినెలా కార్యక్రమం చేస్తున్న రంగభూమి కమిటి వారికి అభినందనలు అని తెలిపారు . ఎమ్మెల్యేతో మాట్లాడి కళాకారుల కాలనీ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ రంగభూమి సంఘం వారు చేసే ప్రతి కార్యక్రమంలో కూడా నన్ను ఇన్వాల్వ్ చేయటం నాకు ఎంతో సంతోషంగా ఉందని,కళాకారులకు సంబంధించినటువంటి సహాయ సహకారాలు చేయటానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నేతృత్వంలో మేము సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. అనంతరం పాటల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా అంగలకుర్తి ప్రసాద్ , ధేనువుకొండ సుబ్బయ్య, వాకా సంజీవరెడ్డి, కేవీ రంగా రావు, అదిపూడి నరేంద్ర, బెబి రాణి, జాలాది మోహన్ ఏల్చూరి అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు మంచి విద్యతోనే మహిళా సాధికారత సాకారం

## ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

## గీతాంజలి స్కూల్ ఫేర్ వెల్ డే వేడుకల్లో పాల్గొన్న జీవీ ఆంజనేయులు, మక్కెన

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 8)

కుటుంబ నిర్వహణ మొదలు ఆకాశంలో విమానాలు నడిపే పైలెట్, ప్రాణం నిలిపే డాక్టర్ల వరకు అన్నింటా తమదైన ముద్రవేస్తున్న మహిళల అభ్యున్నతికి చదువే సరైన సాధనమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎక్కడ మహిళలకు గౌరవం, మర్యాద ఉంటా యో అక్కడే సంతోషాలు అభివృద్ధి ఉంటాయని ప్రతిఒక్కరు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మారిన పరిస్థితుల్లో గ్రామ సర్పంచ్‌ల నుంచి దేశాల ప్రధానమంత్రుల వరకు ప్రతిస్థాయిలో, ప్రతి బాధ్యతల్లో తమను తాము నిరూపించుకుంటున్నారన్నారు. సమర్థత, అవినీతి తావులేని పాలన అందిస్తున్నారని.. ఇలాంటి నేపథ్యంలో మహిళలకు అండగా నిలవడం ప్రతిఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారాయన. వినుకొండ పట్టణంలోని గంగినేని కల్యాణ మండపంలో శనివారం గీతాంజలి స్కూల్ ఫేర్ వెల్ డే వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌జీవీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక మహిళలపై కన్నెత్తి చూడాలంటే పోకిరీలు భయపడే పరిస్థితులు తెచ్చామన్నారు. మహిళలకు ఆస్తిహక్కు ఇచ్చిన ఎన్టీఆర్ కొడుకు, కుమార్తె సమానం అని చెబితే వారికి విద్య, డ్వాకా సంఘాల ద్వారా ఆర్థిక స్వాలంబన అందిస్తూ నిజమైన సాధికారితకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలు వేసారన్నారు. చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయిన దగ్గర్నుంచి నేటి వరకు అన్నింటా మహిళల పక్షపాతిగానే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు చీఫ్ విప్ జీవీ బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు అందరు కూడా ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్

## - ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు - శక్తి యాప్‌ను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబునాయుడు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు మార్కాపురం విచ్చేసిన సందర్భంగా మార్కాపురం - తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద పుష్పాలు అందజేసి సాదర స్వాగతం పలికారు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రతకై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. పలు అధునాతన భద్రతా ఫీచర్లను ఈ "శక్తి" యాప్‌కు జోడించడం జరిగింది. మహిళలకు ఆపద కాలంలో అత్యవసరం సహాయం అందించే "శక్తి" యాప్ ఒన్ టచ్ ఎస్‌వోఎస్ బటన్- వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. షేక్ ట్రిగ్గర్, హ్యాండ్ గెస్టర్ ఎస్‌వోఎస్ యాప్ ఓపెన్ చేయకుండానే ఎస్‌వోఎస్ అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లోకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది. దీని ద్వారా పోలీసు అధికారుల తక్షణ స్పందనకీ ఫ్యూచర్స్: ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు, మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్ లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్‌ను ఈ "శక్తి" యాప్‌లో పొందుపరచడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా , గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ఏపీఎస్పీ బెటాలియం ఐ.జి బి.రాజ కుమారి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, ఇతర అధికారులు, ప్రజానిధులు, తదితరులు పాల్గొన్నారు.







# పటిష్ట బందోబస్తు నడుమ విజయవంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 8)

అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకలకు ముఖ్యమంత్రి పాల్గొని తిరిగి బయలుదేరారు. జిల్లా ఎస్పీ పోలీస్ కంట్రోల్ రూమ్, డ్రోన్, సిసి కెమెరాలతో పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన దగ్గర నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించడమైనదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో డీ-బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్త్ విజయవంతంగా పూర్తి చేసినందుకు సభా వేదిక, రూట్ మరియు ట్రాఫిక్, బందోబస్తు అధికారులను మరియు మహిళా సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఒక పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విధులు నిర్వర్తిస్తే, విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరి సమిష్టి కృషి కీలకమన్నారు. పోలీస్ శాఖతోపాటు ఇతర శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. బందోబస్తు విధులు చక్కగా విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి రివార్డ్స్ ప్రకటించారు. రాష్ట్ర డిజిపి ఆర్మ్ గార్డ్ ఆర్ఎస్ఐ మస్తాన్ వలి, పదిమంది సిబ్బందికి క్యాష్ రివార్డ్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, గుంటూరు అడిషనల్ ఎస్పీ సుప్రజ, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.







# నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి

## డిఇఓ కిరణ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 8)

మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు హెడ్ మాస్టర్ మంత్రు నాయక్ అధ్యక్షతన ఉత్సాహవంతంగా నిర్వహించారు. డిఇఓ ఎ. కిరణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ఈ వున్న కొద్దిసమయం ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని ఒక క్రమబద్ధమైన టైంటేబుల్ ఏర్పాటు చేసుకుని చదివితే మంచిఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థుల యొక్క కృషి అంతా ఫలితాలలో వ్యక్తమవుతుందని మంచి ఫలితాలతో పాఠశాలకు , తల్లిదండ్రులకు , మండలానికి జిల్లాకు మంచిపేరు తీసుకుని రావాలి అని పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ సంవత్సరమంతా ఎంత చదివామన్నదికాదు ఎంత మంచి ఫలితాలు వచ్చియన్నది ముఖ్యమనీ, చదవటం అందరూ చదువుతారు కానీ పరీక్షలు కొందరే బాగా రాయగలుగుతారు .అదే ఫలితాలు వస్తాయన్నారు. మీకు మీరుగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ,టీవీ లు , సెల్ ఫోన్లు , సినిమా లతో సమయాన్ని వృథా చేసుకోరాదని మంచి ఫలితాలతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. మరో ముఖ్య అతిధి డిప్యూటీ డిఇఒ శామ్యూల్ జాన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంత ఉత్సాహంగా వున్నారో పరీక్షలు కూడా బాగా చదివి అంతే ఉత్సాహంగా రాయాలన్నారు.ఇప్పుడున్న కొద్ది సమయమైనా ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రు నాయక్ మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి మా చిన్నారులను ఆశీర్వదించిన డిఇఓ కిరణ్ కుమార్ డివైఇఓ శామ్యూల్ జాన్ యంఇఓలు ఆంజనేయులు, మస్తాన్ నాయక్, మల్లూ నాయక్, రాజశేఖర్‌రెడ్డికి ,ప్రధానోపాధ్యాయులు హేమ్లా నాయక్ బాలు నాయక్ ఏపీజీబీ మేనేజర్ రంజం నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రూనాయక్ మాట్లాడుతూ సంవత్సరమంతా ఎన్నో అల్లర్లు , తమాషాగా సాగినప్పటికీ పరీక్షలు రాయాల్సిందేననీ , ఆఫలితాలే మీ భవిష్యత్తుకు బాటలు వేస్తాయనీ, మంచి ఫలితాల కోసం ఈ వున్న కొద్దికాలం ఉపయోగించుకోవాలనీ ,ఉపాధ్యాయుల సూచనలు పాటించాలనీ తెలిపారు. వివిధ మండల విద్యాధికారులు, పాఠశాల సిబ్బంది హాజరై విద్యార్థులు మంచిఫలితాలతో మంచి భవిష్యత్తుకు బాటలు ఏర్పాటు చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు , వేషధారణలు , నాటికలు చాలా సందేశాత్మకంగా , ఉత్సవంతంగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో ప్రత్యేకతలు గుర్తించి వారికి తగు తర్ఫీదు నిచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించిన ఉపాధ్యాయులు శ్నాగేశ్వరరావు నాయక్, శ్రీదేవి, లక్ష్మీ దేవి, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి నాయక్, దేవ ప్రసాద్, పోతురాజు అభినందనీయులు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థుల పై చూపిన శ్రద్ధ, ప్రేమానురాగాలు, సహకారం మరిచిపోలేనిదని ప్రధానోపాధ్యాయులు ప్రశంసల జల్లు కురిపించారు.







# సమాన హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి

## జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 8)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలంతా సమాన హక్కుల కోసం సమానత్వ సాధన కోసం ఉద్యమించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు పిలుపునిచ్చారు. స్థానిక సత్యనారాయణపురంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సభ జరిగినది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుల్లారావు మాట్లాడుతూ సంపద సృష్టికి సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్న మహిళలకు సమానత్వం నేటికీ లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని ఆటంకాలు అధిగమిస్తూ సమాజ మనుగడకు తమ శక్తినంత ధారపోస్తున్న మహిళలకు నేటికీ సమాన హక్కులు దక్కలేదని, సమాన హక్కుల సాధనకు సమైక్యంగా ఉద్యమాలు చేయడం ద్వారానే వాటిని సాధించుకో గలరని అన్నారు. అంతరిక్షంలోకి మానవుడు అవలీలగా పోయి వస్తున్న దశలో అనాగరికమైన సనాతన సంప్రదాయాలు సమాజంలో పెచ్చుమీరటం విచారకరమని అన్నారు. సనాతన భావాలు సమాజ మనుగడకు ఆటంకం అని, మహిళల అభివృద్ధికి అవి గొడ్డలి పెట్టు లాంటివి అని అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వేడుకలుగా జరుపుకోవడం కాదని శ్రామిక మహిళ పోరాట దినోత్సవంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. హక్కుల సాధన కోసం అది ఒక స్ఫూర్తివంతమైన దినంగా జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌర సంఘాల సమాఖ్య కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచినా మహిళలు వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు కాలరాయబడుతున్నాయని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ స్ఫూర్తి, సమానత్వ విలువలు మరుగున పడుతున్నాయని అన్నారు. భేటీ బచావో బేటి పడావో వంటి నినాదాలు కేవలం కాగితాల్లో మాత్రమే పరిమితమయ్యాయి అని అన్నారు. ధరలు చార్జీల భారాలతో ప్రజల సతమతమవుతున్నారని అన్నారు. స్థానికంగా నివాస ప్రాంతాల్లో మంచినీరు, డ్రైనేజీ, విపరీతమైన దోమలు లాంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకర్మని అన్నారు. ఈ సమస్యలపై కూడా మహిళలు ఉద్యమాల్లోకి రావాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ పాలకుల విధానాలు, మన విద్యా వ్యవస్థ, సామాజిక పరిస్థితులు పురుషాధిపత్యాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో జీవిత భాగస్వామిని స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే హక్కును హరించారని, కులం లేదా ఆస్తి కారణంగా ప్రేమ వివాహాల విషయంలో మోసం చేసినా నేరంగా పరిగణించకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. లవ్ జిహాద్ పేరిట మతాంతార వివాహాలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారని, ఉత్తరప్రదేశ్ తో పాటు దేశం లో మన రాష్ట్రంలో కూడా పరువు హత్యలు పెరిగాయని, కులమత ఉన్మాద చర్యలు వ్యాప్తి చెందుతున్నాయని, స్త్రీలపై అత్యాచారాలు హింస పెరుగుతున్నాయని అన్నారు. మహిళలపై హింస రోజురోజుకు పెరగడానికి మరొక ప్రధాన కారణం మద్యాన్ని ప్రభుత్వం ఆదాయ వనరుగా మార్చిందన్నారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో సమానత్వం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ వేముల మాలకొండయ్య, ఐద్వా నాయకురాలు కే. రాజేశ్వరి, పెద్దినేని లక్ష్మి, వై మల్లేశ్వరి ఎన్. హరిణి, పి. ఉష, వి. విజయ, పి.భారతి, కే. కోటేశ్వరమ్మ, కే.ఈశ్వరమ్మ, కే. లక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.